ప్రజాశక్తి

గురువారం 7 ఆగస్టు 2025 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

ఆర్‌టిసి స్థలాల పరిరక్షణకు

మహాధర్నా

ప్రజా ఉద్యమాల ఉధృతికి పరిరక్షణా కమిటీ నేతల పిలుపు

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ పాత బస్టాండ్ స్థలాన్ని లూలూ కంపెనీకి ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ ఆర్‌టిసి స్థలాల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యాన బుధవారం పాత బస్టాండ్ వద్ద మహాధర్నా నిర్వహించారు. జిఒ నెంబర్ 137ను రద్దు చేయాలని, ఆర్‌టిసి స్థలాలను పరిరక్షించాలని, లూలూ కంపెనీకి ప్రభుత్వ స్థలాలను ప్రతిఘటించాలని, కూటమి ప్రభుత్వ భూ దాహాన్ని నిలువరించాలని, పర్యావరణాన్ని కాపాడాలని ఆందోళనకారులు నినాదాలు చేశారు. రూ.400 కోట్ల విలువైన విజయవాడ పాత బస్టాండ్ 4.17 ఎకరాల స్థలాన్ని లూలూ బహుళజాతి సంస్థకు ధారాదత్తం చేస్తూ జారీ చేసిన జిఒ 137 రద్దు చేసే వరకూ ఆర్‌టిసి ఇతర కార్మిక, వ్యాపార, వాణిజ్య, పౌర, ప్రజా సంఘాలవారు, నగర ప్రముఖులు, సామాజికవేత్తలు, మేధావులు, ప్రైవేటీకరణను వ్యతిరేకించే అన్ని వర్గాల ప్రజలు పోరాడాలని నేతలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, రైతు సంఘాల సమాఖ్య సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ లూలూ కంపెనీకి ఆర్‌టిసి స్థలాన్ని చదరపు అడుగు రూపాయిన్నరకు కూటమి ప్రభుత్వం కట్టబెట్టిందని విమర్శించారు. లూలూకు కేరళలో రెండు, దేశ వ్యాప్తంగా 13 మాల్స్ ఉంటే ఎక్కడా ఆయా ప్రభుత్వాలు ఎకరం స్థలం కూడా ఇవ్వలేదన్నారు. విశాఖ బీచ్ రోడ్డులో 13 ఎకరాలు, విజయవాడలో 4.17 ఎకరాలు ఇవ్వడానికి సిఎం చంద్రబాబుకు చేతులెలా వచ్చాయని ప్రశ్నించారు. ఆర్‌టిసి స్థలాల పరిరక్షణా కమిటీ కన్వీనర్, ఐలు జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ సామాజిక సంపదను ఎవరు దోపిడీ చేసినా, కొల్లగొట్టినా తాము ఊరుకోబోమన్నారు. సామాజిక సంపద సమాజానికి ఉపయోగపడాలనే ధ్యేయంతో ఆర్‌టిసి స్థలాల పరిరక్షణా కమిటీ ఏర్పడిందన్నారు. నగర ప్రజలంతా తమకు అండగా నిలవాలని కోరారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబురావు, రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ లూలూ కంపెనీకి ఆర్‌టిసి స్థలాలను అప్పగించడాన్ని అడ్డుకుంటామన్నారు. సంపద సృష్టించడానికి కంపెనీలను ఆహ్వానిస్తున్నామని సిఎం చంద్రబాబు చెబుతున్న మాటల్లో వాస్తవం లేదన్నారు. రాష్ట్ర ప్రజల సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని విమర్శించారు. ఆర్‌టిసిని ప్రైవేటీకరించే పనిలో ప్రభుత్వం బిజీగా ఉందన్నారు. వేల కోట్ల టర్నోవర్ కలిగిన లూలూకు బస్టాండ్ స్థలాన్ని కారుచౌకగా ఇవ్వడమంటే చిన్న,

(మిగతా 2లో)

విజయవాడ పాత బస్టాండ్ వద్ద మహాధర్నా చేస్తున్న ఆర్‌టిసి స్థలాల పరిరక్షణా వేదిక నాయకులు

కొండపల్లిలో ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న మహిళలు

ఖాళీ బిందెలతో మహిళల ధర్నా

మంచినీటి సరఫరాను పునరుద్ధరించాలని డిమాండ్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి పట్ణం, పరిసరాల్లోని 104 గ్రామాలకు మంచినీటి సరఫరా లేకపోవడంతో ప్రజలు మంచినీళ్ల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న తమ వేతన బకాయిలు చెల్లించాలని కోరుతూ ఆర్‌డబ్ల్యుఎస్ కాంట్రాక్ట్ కార్మికులు తమ విధులను బహిష్కరించి ఆందోళన బాటపట్టడంతో కొండపల్లి పట్టణంతోపాటు 104 గ్రామాలకు నీటి సరఫరా ఆగిపోయింది. వేసవికి మించిన ఎండలతో, ఉక్క పోతతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు మంచినీరు కూడా లేకపోవడంతో ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక వెంకటేశ్వర సినిమా హాల్ సెంటర్ వద్ద మెయిన్ రోడ్డుపై ఖాళీ బిందెలతో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఎం కొండపల్లి పట్టణ కార్యదర్శి ఎం.మహేష్ మాట్లాడుతూ ఆర్‌డబ్ల్యుయస్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, ప్రజలకు సక్రమంగా తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్

(మిగతా 2లో)

జనవరిలో జరిగిన సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా మహాసభలో మాచిబోయిన లక్ష్మీనారాయణను సత్కరిస్తున్న పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర నాయకులు సిహెచ్.బాబూరావు, వై.వెంకటేశ్వరరావు, బి.ఆర్.తులసీరావు, జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ తదితరులు (ఫైల్ ఫొటో)

నిబద్ధతకు మారుపేరు లక్ష్మీనారాయణ

పలువురు నేతల నివాళి

ప్రజాశక్తి - తిరువూరు : సిపిఎం సీనియర్ కార్యకర్త మాచిబోయిన లక్ష్మీనారాయణ అందరికీ ఆదర్శనీయులని పలువురు నేతలు అన్నారు. కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరులోని తన నివాసంలో బుధవారం తుదిశ్వాస విడిశారు. ఆయన భౌతికకాయాన్ని పలువురు నేతలు సందర్శించి నివాళులర్పించారు. లక్ష్మీనారాయణకు ఐదుగురు కుమారులు, ఆరుగురు కుమార్తెలు ఉన్నారు. ఆయన భార్య గతంలోనే చనిపోయారు. గుంటూరు ప్రాంతం నుండి వచ్చిన ఓ సామాన్య కుటుంబానికి చెందిన లక్ష్మీనారాయణ తిరువూరులో స్థిరపడ్డారు. స్థానిక చీరాల సెంటర్లో చిన్నపాటి జనతా బడ్డీ కొట్టు పెట్టుకొని సోడాలు అమ్ముకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటూనే ప్రజా ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొనేవారు. పార్టీ నిర్ణయాలకు అనుగుణంగా నడుచుకునేవారు.

నిబద్ధతకు మారుపేరు

లక్ష్మీ నారాయణను ఈఏడాది జనవరిలో తిరువూరులో జరిగిన సిపిఎం ఎన్టీఆర్ జిల్లా మహాసభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర నాయకులు సిహెచ్. బాబురావు, వై.వెంకటేశ్వరరావు, బి.ఆర్.తులసీరావు, జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ సన్మానించారు. 92 ఏళ్ల వయసులోనూ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 1955లో కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం తీసుకున్న ఆయన 1964లో పార్టీ చీలిక అనంతరం సిపిఎంలో చేరారు. చివరి వరకూ సభ్యుడిగా కొనసాగారు. అయితే వయోభారం కారణంగా సానుభూతి పరుడుగా ఉంటానని చెప్పిన లక్ష్మీనారాయణ...పార్టీ పట్ల ఆయనకున్న నిబద్ధతకు అద్దం పడుతుంది. 2013 మేలో నిర్వహించిన సుందరయ్య శతజయంతి ఉత్సవాల సందర్భంగా పార్టీకి

(మిగతా 2లో)

నేడు ఎం.ఎస్.స్వామినాథన్ శత జయంతి సభ

ప్రజాశక్తి - విజయవాడ : హరిత విప్లవకారుడు, జాతీయ రైతు కమిషన్ చైర్మన్ ఎం.ఎస్.స్వామినాథన్ శత జయంతి సభ ఈనెల 7వ తేదీ ఉదయం 10 గంటలకు విజయవాడలోని ఎంబి విజ్ఞాన కేంద్రంలో జరుగుతుందని ఎపి రైతు సంఘం, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం, ఎపి కౌలు రైతుల సంఘం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపాయి. ఈ సభలో రాష్ట్ర వ్యవసాయ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి.రాజశేఖర్, ఆచార్య రంగా యూనివర్సిటీ స్పెషల్ సైంటిస్ట్ ప్రసాద్, విశ్రాంత వ్యవసాయ శాస్త్రవేత్త ఎన్.వేణుగోపాలరావు, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.వి.ప్రసాద్, కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు తదితరులు పాల్గొంటారని తెలిపాయి.

పంచాయతీ నిధులకు గ్రహణం

- 15వ ఆర్థిక సంఘం రెండో విడత నిధులు విడుదల చేయని ప్రభుత్వం
- నిధుల లేమితో కుంటుపడుతున్న గ్రామాల అభివృద్ధి

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : కృష్ణా జిల్లాలో గ్రామ పంచాయతీలు నిధుల లేమితో కునారిల్లుతున్నాయి. దీనివల్ల గ్రామాల్లో ప్రజలకు కనీస మౌలిక సదుపాయాల కల్పన సమస్యగా మారింది. నిధుల కొరత పంచాయతీలను వేధిస్తోందని క్షేత్ర స్థాయి అధికారులు చెబుతున్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారం చేపట్టినా గ్రామ పంచాయతీల అభివృద్ధి మాత్రం ముందుకు సాగడం లేదు. ఒకడుగు ముందుకు, రెండడుగులు వెనక్కి అన్న చందంగా సాగుతోంది. దీనివల్ల గ్రామాల అభివద్ధికి ఆమడదూరంలో నిలిచిపోతోంది. రాష్ట్రంలో గత ఏడాది జరిగిన సాధారణ ఎన్నికల్లో ప్రభుత్వం మారింది. గత వైసిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో నూటికి తొంభై శాతం గ్రామపంచాయితీ ఆ పార్టీ అభ్యర్థులే విజయం సాధించారు. రాష్ట్రంలోనూ, పంచాయతీల్లోనూ ఒకే పార్టీకి చెందిన వారు అధికారంలో ఉండడంతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని భావించారు. కానీ అలా జరగలేదు. అదే సందర్భంలో టిడిపి సర్పంచులు మాత్రం వైసిపి ప్రభుత్వం గ్రామ పంచాయతీ నిధులను దారి మళ్లిస్తోందని, దీంతో గ్రామాల అభివృద్ధి కుంటుపడుతోందని ఆరోపించారు. స్థానిక సంస్థల నిధులు, విధులుపై

(మిగతా 2లో)

కృష్ణాజిల్లాలో మొత్తం 497 గ్రామపంచాయతీలు ఉన్నాయి. వీటిలో అనివార్య కారణాల వల్ల 20 పంచాయితీలకు ఎన్నికలు నిర్వహించలేదు. మిగిలిన 479 గ్రామపంచాయతీలకు మొదటి విడత 15వ ఆర్థిక సంఘం నిధులు గతేడాది అక్టోబర్ 10వ తేదీన రూ.10 కోట్లు, అదే నెల 25 తేదీన రూ.15 కోట్లు... మొత్తం 25 కోట్లు విడుదల చేసింది. ఈ నిధులను గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణం, పారిశుధ్య నిర్వహణ, తాగునీరు, వీధిదీపాల నిర్వహణతోపాటు ప్రాధాన్యతా క్రమంలో అభివద్ధి కార్యక్రమాలకు వినియోగించాల్సి ఉంది. అయితే మొదట రెండు విడతల్లో విడుదల చేసిన నిధుల్లో ఇంకా కొన్ని గ్రామ పంచాయతీల్లో రూ.11.68 లక్షలు మిగులు ఉన్నాయని, అంతేగాక పంచాయతీల నుండి పూర్తి స్థాయిలో ఖర్చు చేసినట్లు యుసిలు సమర్పించలేదని, దీనివల్లే రెండో విడత నిధులు గ్రామ పంచాయతీలకు జమ చేయలేదని ప్రభుత్వం చెబుతోంది.

మీడియాతో మాట్లాడుతున్న కొడాలి వెంకట సుబ్బారావు

స్వార్థం కోసం సామాజిక వర్గాల ప్రస్తావన తేవొద్దు

కెటిఆర్‌కు ఎపికెఎస్‌ఎస్ నేతల హితవు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రాజకీయాలు రాజకీయాలుగానే ఉండాలని, అయితే టిఆర్‌ఎస్ నాయకుడు కెటిఆర్ తన స్వార్థ ప్రయోజనాల కోసం రాజకీయాల్లోకి కులాలను లాగి తమ సామాజిక వర్గాన్ని కించపరుస్తూ లబ్ధి పొందాలనుకోవడం మంచి పద్ధతి కాదని ఆంధ్రప్రదేశ్ కాకతీయ సేవా సమాఖ్య (ఎపికెఎస్‌ఎస్) అధ్యక్షులు కొడాలి వెంకట సుబ్బారావు పేర్కొన్నారు. హోటల్ సెంటర్ సైడ్ కాన్ఫరెన్స్ హాల్లో ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడుతూ వ్యాపారం చేసినా, వ్యవసాయం చేసినా తాము వెళ్లిన అన్ని ప్రాంతాల్లో అభివృద్ధికి కషి చేశామని చెప్పారు. మీడియా సమావేశంలో సమాఖ్య నాయకులు బెజవాడ వెంకటరావు, కొర్రపాటి అయోధ్య రామారావు, తమ్మినేని రమేష్, గుత్తికొండ లీలా కృష్ణ ప్రసాద్, సభ్యులు యార్లగడ్డ వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.

కళారూపాల ప్రదర్శన పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ జి.లక్ష్మీశ

ప్రజాశక్తి - విజయవాడ : 78 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జాషువా సాంస్కృతిక వేదిక, అమరావతి బాలోత్సవం ఆధ్వర్యంలో ఈనెల 13వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు 'స్వాతంత్ర్య ఉద్యమ శంఖారావం'పై జరిగే కళారూపాల ప్రదర్శన పోస్టర్‌ను బుధవారం ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అమరావతి బాలోత్సవం ప్రధాన కార్యదర్శి రామిశెట్టి కొండలరావు, ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ అధ్యక్షులు ఎ.సునీల్ కుమార్, అరసవల్లి గిరిధర్, జాషువా సాంస్కృతిక వేదిక కార్యదర్శి గుండు నారాయణరావు, పి.ఐజాక్ నూటన్, చంద్రిక, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

ఆర్‌టిసి స్థలాల పరిరక్షణకు మహాధర్నా

మధ్య తరగతి వ్యాపారులను నాశనం చేయడమే అవుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు ఒక్క గజం స్థలం ఇవ్వలేదని, అయితే కార్పొరేట్లకు మాత్రం వేలాది ఎకరాలను కట్టబెడుతోందని విమర్శించారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు మాట్లాడుతూ ప్రజా ఉద్యమాల ద్వారానే ఆర్‌టిసి స్థలాలను, లక్షలాది ఎకరాల భూములను కాపాడుకోగలమన్నారు. సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ ఆన్‌లైన్ వ్యాపారం వచ్చిన తర్వాత చిరు, మధ్య తరగతి వ్యాపారులు తీవ్రంగా దెబ్బతిన్నారని, లూలూ కంపెనీ వస్తే వారి జీవనోపాధి మరింత ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎస్‌కె.జిలానీబాషా మాట్లాడుతూ 137 జిఒను రద్దు చేసే వరకూ ఆర్‌టిసి జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యాన ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఆర్‌టిసి ఎంప్లాయిూస్ యూనియన్ విజయవాడ జోన్ కార్యదర్శి వై.ఎస్.రావు మాట్లాడుతూ ప్రజల ఆస్తిగా ఉన్న ఈ స్థలాన్ని లీజుకు కట్టబెట్టే హక్కు ప్రభుత్వానికి లేదన్నారు. జెవివి నాయకులు వి.లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ భూముల పందేరంపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షులు కొనకళ్ల విద్యాధరరావు మాట్లాడుతూ 137 జిఒను ఉపసంహరించుకోకపోతే వర్తక, వాణిజ్య సంఘాల ఆధ్వర్యాన బంద్‌కు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఐఎఫ్‌టియు నాయకులు కె.పోలారి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు చిట్టిపాటి వెంకటేశ్వరరావు, ఆర్‌టిసి పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు మురహరి తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి.నాగేశ్వరరావు, నగర నాయకులు బోయి సత్యబాబు, పి.కృష్ణ, కె.దుర్గారావు, ఎఐటియుసి నాయకులు లంకా దుర్గారావు, మూలే సాంబశివరావు, టిడిపి మాజీ నగర అధ్యక్షులు కెవిపి బసవేశ్వరరావు, సామాజిక కార్యకర్త గోగినేని ధనుశేఖర్ పాల్గొన్నారు.

పంచాయతీ నిధులకు గ్రహణం

వైసిపి ప్రభుత్వం దాడి చేస్తోందని, సర్పంచుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తోందని చెబుతూ పలు రూపాల్లో ఆందోళనలు కూడా చేశారు. రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రాష్ట్ర ప్రభుత్వానికీ, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు మధ్య పొసగడంలేదు. ఈనేపథ్యంలో 15వ ఆర్థిక సంఘం రెండో విడత నిధులు రూ.25 కోట్లు విడుదలైనా ఇప్పటివరకు పూర్తిస్థాయిలో ఖర్చు చేయకుండా కాలయాపనం చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. మరోవైపు ఈ నిధులను కూటమి ప్రభుత్వం ఇతర అవసరాలకు మళ్లించి పంచాయతీలను నిర్వీర్యం చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. విడుదలైన నిధులు ఖర్చుచేసి యుసిలు సమర్పించకపోవడంతోనే ఆర్థిక సంఘం నిధులు పంచాయతీలకు జమ చేయలేదని ప్రభుత్వం వాదిస్తోంది. వైసిపి ప్రభుత్వం తప్పిదాలను ఎత్తిచూపించిన కూటమి ప్రభుత్వ పెద్దలు అధికారంలోకి వచ్చినా అదే బాటలో నడవడం విమర్శలకు తావిస్తోంది.

ఖాళీ బిందెలతో మహిళల ధర్నా

చేశారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు వాటర్ ట్యాంకుల ద్వారానైనా మంచినీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. మంచినీటి సరఫరాను పునరుద్ధరించకపోతే మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిపిఎం కొండపల్లి పట్టణ నాయకులు ఎస్‌కె.బాషా, ఐద్వా పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎల్.పార్వతి, కె.బేబీ సరోజినీ, సిపిఎం నాయకులు ఎన్.బాబ్జి, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

కమిషనర్‌కు వైసిపి కౌన్సిలర్ల వినతి

కొండపల్లి పట్టణ ప్రజల మంచినీటి కష్టాలను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్‌కు వైసిపి కౌన్సిలర్లు వినతిపత్రం సమర్పించారు. కనీసం తాగునీరు సరఫరా చేయకపోవడం అత్యంత దుర్మార్గమన్నారు. వెంటనే అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతూ కొండపల్లి మున్సిపల్ కమిషనర్ రమ్య కీర్తనకు వైసిపి కౌన్సిలర్లు, నాయకులు వినతిపత్రం అందజేశారు.

వివాదం పరిష్కారం

సిపిఎం, సిపిఐ, వైసిపి ఆందోళనలు, ప్రజల నిరసనల నేపథ్యంలో మైలవరం ఎంఎల్‌ఎ వసంత కృష్ణ ప్రసాద్ చొరవతో అధికార యంత్రాంగం దిగి వచ్చింది. పంప్‌హౌస్ వద్దకు ఇంజనీరింగ్ చీఫ్ హెడ్ గాయత్రీ దేవి, కాంట్రాక్టర్ రామారావు చేరుకుని కార్మికులతో చర్చించారు. కార్మికుల బకాయి జీతాలు వెంటనే చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో కార్మికులు నీటిని విడుదల చేశారు.

నిబద్ధతకు మారుపేరు లక్ష్మీనారాయణ

రూ.50 వేలు ఫిక్స్ డిపాజిట్ చేసి ప్రతి సంవత్సరం దానిపై వచ్చే వడ్డీని పార్టీ కార్యక్రమాలకు ఉపయోగించేలా చేయాలని కోరారు. 2015లో సిపిఎం తిరువూరు డివిజన్ కార్యాలయ నిర్మాణానికి లక్ష రూపాయలను అందజేశారు. తాను మంచి కమ్యూనిస్టుగా ఉంటూనే కుటుంబ సభ్యులను కూడా పార్టీ పట్ల విధేయులుగానే తీర్చిదిద్దారు. పెద్దకుమారుడు నాగేశ్వరరావు, రెండో కుమారుడు వెంకట్రావ్, మూడో కుమారుడు నరసింహారావు, నాలుగో కుమారుడు రవి, ఐదో కుమారుడు లెనిన్ వివిధ పత్రికలకు సుదీర్ఘకాలంగా ఏజెంట్లుగా, పేపర్ బాయ్‌లుగా ఉన్నారు. వీరిలో ఇద్దరు కుమారులు పార్టీ సభ్యులుగా ఉన్నారు. రవి ప్రజాశక్తి ఏజెంట్‌గా, పేపర్ బాయ్‌గా కొనసాగుతున్నారు. 92 ఏళ్ల వయస్సులోనూ కళ్ల జోడుతో పనిలేకుండానే ప్రజాశక్తి పేపరును క్షుణ్ణంగా చదివేవారు. లక్ష్మీ నారాయణ అంత్యక్రియలు గురువారం ఉదయం 11 గంటలకు తిరువూరులో జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

పలువురు నేతల నివాళి

లక్ష్మీ నారాయణ భౌతికకాయంపై సిపిఎం సీనియర్ నాయకులు సానికొమ్ము నాగేశ్వరరెడ్డి పార్టీ పతాకాన్ని కప్పారు. మరో సీనియర్ నాయకుడు గుళ్లపల్లి వెంకటరత్నం పూలమాలవేసి నివాళులర్పించారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేకల నాగేంద్రప్రసాద్, నాయకులు ఎస్వీ.భద్రం, నూకల సత్యనారాయణ, పంతంగి శ్రీనివాసరావు, బి.వెంకటేశ్వరరావు, ఏ.రవి, సిహెచ్.సత్యనారాయణ, ఎస్‌కె.సత్తార్, కాగిత రాము, మహిళా సంఘం నేతలు సానికొమ్ము కుమారి, ఏం.రవి కుమారి, పిఎన్‌ఎం నేతలు పి.తులసీరాణి, కె.వెంకటరత్నం నివాళులర్పించారు.

బి.ఆర్.తులసీరావు, డి.వి.కృష్ణ సంతాపం

లక్ష్మీ నారాయణ మృతికి సిపిఎం సీనియర్ నాయకులు బి.ఆర్.తులసీ రావు, ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ సంతాపం తెలిపారు. పార్టీ పట్ల ఆయన చూపిన నిబద్ధతను, పార్టీకి అండగా నిలిచి ప్రోత్సహించిన తీరును కొనియాడారు. ఆయన మృతి పార్టీకీ, ప్రజాతంత్ర ఉద్యమానికీ తీరని లోటని అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. సిపిఎం నాయకులు కె.స్వరూపరాణి సంతాపం తెలిపారు.

పబ్లిక్ నోటీసు

మహారాజశ్రీ 4వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, విజయవాడ

ఓ.ఎస్. నెం. 1861/2023

బిట్వీన్ :
నూతి రామారావు ..... వాది
మరియు
1. వల్లంశెట్టి మధు అలియాస్ మధుసూధనరావు
2. వల్లంశెట్టి పద్మ
డో. నెం. 20-3/2-35/18, శారద విద్యాలయం దగ్గర, అయోధ్యనగర్, విజయవాడ ... ప్రతివాదులు

పైన ఉదహరించిన కేసులో శ్రీ కోర్టువారు చాలాసార్లు సమన్లు జారీచేసినన్నూ మీరు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నందున శ్రీ కోర్టువారు పత్రికా ముఖముగా మీకు సమన్లు జారీచేస్తూ ది: 03.09.2025 వ తేదీన వాయిదా వేసినారు. కనుక మీరు ఇరువురు వాయిదా రోజున హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసుకొనవలెనని లేనిచో మీ పరోక్షముగా సదరు కేసు తీర్మానించబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

శ్రీ కోర్టువారు ఉత్తర్వులతో....
ఎన్.చంద్రశేఖర్, న్యాయవాది
విజయవాడ **విజయవాడ.**
తేది:04.08.2025 సెల్: **9246492488**

మహారాజశ్రీ Vవ అడిషనల్ జిల్లా జడ్జి వారి కోర్టులో, ఏలూరు.

ఎం.వి.ఓ.పి.నెం.115/2025

బిట్వీన్ :
మొక్కల కట్టి దేవయ్య ...పిటీషనర్
&
గాజుల నాగబాబు & ఇతరులు ...రెస్పాండెంట్స్
2వ రెస్పాండెంట్ :
శింగంశెట్టి హరికృష్ణ, S/o. మహేశ్వరరావు, టాటా ఇంట్రాట్రక్ యజమాని నెం. AP 39UL 2898, R/o.H.No.70-9-10, లైన్ టవర్స్, శాంతి నగర్, పటమట, విజయవాడ, కృష్ణాజిల్లా.

అను వారికి నోటీసులు అమలు కొరకు పైకోర్టు వారి ఎదుట ది.**20-8-2025** తేది ఉదయం 10.30 ని॥లకు స్వయంగా గాని వకీలు గారి ద్వారా గాని హాజరయి తమ ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనియెడల దావా సంగతులు తమ పరోక్షమున తీర్మానించెదరు.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

బద్ది వరహాలరావు
బద్ది శిరీష, బద్ది అవినాష్
అడ్వకేట్స్, విజయవాడ.
సెల్: 9440653935

మెట్రో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్
క్వాలిటీ హెల్త్ కేర్

29-14-32, నక్కలరోడ్ క్రాస్ జంక్షన్, సూర్యారావుపేట, విజయవాడ-2,
ఫోన్: 0866-2442666, 9912370666 ఇమెయిల్: metrossh@gmail.com

గమనిక: మెడికల్ రికార్డ్స్ తొలగించబడుచున్నవి.

మెట్రో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ నందు జనవరి 1, 2018 నుండి డిసెంబర్ 31, 2019 వరకు మెడికల్ రికార్డ్స్ తొలగించాలని నిర్ణయించడమైనది. ఈ విషయానికి సంబంధించి మరింత సమాచారం కొరకు ఆగస్టు 31, 2025 తేదీ లోగా ఉదయం 11 గం.ల నుండి మధ్యాహ్నం 2 గం.ల మధ్య హాస్పిటల్ నందు సంప్రదించగలరు.

ఇట్లు
మేనేజ్‌మెంట్, మెట్రో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్

IN THE COURT OF THE CONTROLLING AUTHORITY UNDER PAYMENT OF GRATUITY ACT, 1972 & ASSISTANT COMMISSIONER OF LABOUR :: KAKINADA

P.G.M.P. No. 4 / 2025

Between:
Sri Tekimudi Dorababu, age 30 years, S/o. T.Dhana Vishnu, D.No. 1-345, Madhavapatnam, Samalkota Mandal, Kakinada District - 533 005 (P.No.8121944137) ...Petitioner/Applicant
and
The Managing Director, Andhra Pradesh State Beverages Corporation Ltd. (APSBCL), 3rd Floor, IHC Corporate, Mangalagiri, Guntur District, Andhra Pradesh and others ...Respondents/Opponents

To: 3) Reddy Enterprises, D.No.26-13-57, Sanyasiraju Street, Near Kareem Hotel, Gandhinagar, Vijayawada - 520 001.

పై నెంబరు కేసులో 3వ పార్టీ అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్య పూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.**22-08-2025** తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజు మధ్యాహ్నం **3.00** గం॥లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
Ch.S.Ramachandra Murthy
D.No.8-13/1-2/2, Near Brahmamgari Temple, Pratapnagar, Near Atchutapuram Gate, Kakinada, Cell: 9494135553

IN THE COURT OF THE AUTHORITY UNDER SECTION 50 OF ANDHRA PRADESH SHOPS AND ESTABLISHMENT ACT, 1988 & ASSISTANT COMMISSIONER OF LABOUR :: KAKINADA

A.P.S.E. Case No.1 / 2025

Between:
Sri Tekimudi Dorababu, age 30 years, S/o. T.Dhana Vishnu, D.No. 1-345, Madhavapatnam, Samalkota Mandal, Kakinada District - 533 005 (P.No.8121944137) ...Petitioner/Applicant
and
The Managing Director, Andhra Pradesh State Beverages Corporation Ltd. (APSBCL), 3rd Floor, IHC Corporate, Mangalagiri, Guntur District, Andhra Pradesh and others ...Respondents/Opponents

To: 3) Reddy Enterprises, D.No.26-13-57, Sanyasiraju Street, Near Kareem Hotel, Gandhinagar, Vijayawada - 520 001.

పై నెంబరు కేసులో 3వ పార్టీ అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్య పూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.**22-08-2025** తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజు మధ్యాహ్నం **3.00** గం॥లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
Ch.S.Ramachandra Murthy
D.No.8-13/1-2/2, Near Brahmamgari Temple, Pratapnagar, Near Atchutapuram Gate, Kakinada, Cell: 9494135553

IN THE COURT OF THE IV ADDL DISTRICT JUDGE (CUM) FAMILY COURT AT VIJAYAWADA

F.C.O.P.No.1276 / 2023

Between:
Jonnalagadda Rajendra Kumar...Petitioner
And
Jonnalagadda Shanthi @ Katta Shanthi ..... Respondent

Jonnalagadda Shanthi @ katta shanthi
D. No. 262, 2nd ward Main Rood,
Akunuru, Krishna District - 521245

మా క్లయింట్ జొన్నలగడ్డ రాజేంద్ర కుమార్, పైన తెలిపిన నెంబర్ గల విడాకుల పిటిషన్ వేసియున్నారు. కాబట్టి కోర్ట్ వారు మీకు నోటీసు ఇవ్వమని ఆర్డర్ జారీ చేయడం జరిగినది. సదరు పైన తెలిపిన కేసు వాయిదా 12/09/2025 రోజున కలదు. కావున మీరు కోర్ట్ వారి ఆదేశాల మేరకు 12/09/2025 తేదిన ఉదయం 10.30 గంటలకు మీరు స్వయముగా కాని, మీ తరఫు న్యాయవాది కాని కోర్ట్ కు హాజరు కాగలరు మరియు ఏమైనా అభ్యంతరాలు ఉన్న యెడల సదరు కోర్ట్ వారికి తెలియపరచుకోగలరు. సదరు కోర్ట్ కు పైన తెలిపిన సమయానికి కోర్ట్ కు హాజరు కాని పక్షంలో మీకు వ్యతిరేకంగా ఆర్డర్ ఇవ్వగలరు. ఇది కోర్ట్ ఆర్డర్ ప్రకారం వేయించిన పబ్లిక్ నోటీసు.

S.A. Jilani
S. Jyothi
Advocates, Vijayawada

From,
SANKU DURGA RAMACHANDRA RAO
ADVOCATE HIGH COURT OF ANDHRA PRADESH & TELANGANA
Flat No.207, 3rd Floor, KNR PRIME Apartments, Tadepalli, Guntur District, Andhra Pradesh - 522501
Phone No. 7673957702
To,
The Branch Manager,
South India Bank, I Town Branch,
Vijayawada, Andhra Pradesh

SELF DECLARATION

I, Deepthi Saggurthi @ Kancharla Deepthi W/o Kancherla Srikanth, aged about 39 years old, R/o H.No.59A-16-5/1, RTC Colony, Vijayawada-520008, hereby declare that I am the absolute owner of the property admeasuring 258 square yards together with their building thereon bearing H/No.64-1-18, Krishnaveni School Road, situated in R.S.No.68/13 (S.No.202), Patamata Village, Vijayawada Taluk, NTR District, Andhra Pradesh, having acquired the same from Late Smt. Kancharla Rushendra Mani, by her last WILL dated 20-09-2021, bequeathed the property described above in my favour. Thereafter, a Partition Deed bearing Document No.2255/2024 on the file of the Joint Registrar, Vijayawada, further solidified my ownership over the above described property.

Therefore, it is hereby declared that the property above described is my self-acquired property having acquired the same vide Document No.2255/2024 on the file of the Joint Registrar, Vijayawada, and no other person has any vested interest over the said property.

If any objections with in 21 days from today.

Deepthi Saggurthi
@ Kancharla Deepthi.

ENCLOSURES:
Partition Deed bearing Document No.2255/2024

మూడు పిఏసిఎస్‌లకు కమిటీల నియామకం

ప్రజాశక్తి-గన్నవరం : మండలంలోని పలు పిఏసిఎస్ లకు త్రీమన్ కమిటీని నియమిస్తూ ప్రభుత్వం బుధవారం ఆదేశాలు జారీ చేసింది. సూరంపల్లి పిఏసిఎస్ చైర్ పర్సన్‌గా గొట్టిపూళ్ళ వీరబాబు, డైరెక్టర్ లుగా బాణవత్ బాల నాయక్, రామినీడు బసవపూర్ణయ్య, పురుషోత్తపట్నం పిఏసిఎస్ చైర్ పర్సన్ గా గుమ్మడి విజయలక్ష్మి, డైరెక్టర్ లుగా తాడిశెట్టి శ్రీనివాసరావు, కొండపల్లి శ్రీనివాసరావు, గోపవరపుగూడెం పిఏసిఎస్ చైర్ పర్సన్ గా వేమూరి రవి, దేవరపల్లి చింపిరయ్య, కొలుసు రాణిలను ప్రభుత్వం నియమించింది.

క్షతగాత్రులను పరామర్శిస్తున్న రమేష్‌బాబు

ఆటో ప్రమాద బాధితులకు పరామర్శ

ప్రజాశక్తి-అవనిగడ్డ : మోపిదేవి మండలం ఉత్తర చిరువోలు లంక వద్ద ఆటో బోల్తాపడి గాయాలకు గురై అవనిగడ్డ ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్న కొత్తపేట ఎస్సీ కాలనీవాసులను అవనిగడ్డ మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు పరామర్శించారు. బుధవారం పంచాయతీ పరిధిలోని కొత్తపేట ఎస్సీ కాలనీ వాసులు వరి నాట్లు వేసే నిమిత్తం ఆటోలో వెళుతుండగా ఉత్తర చిరు ఓలులంక పరిధిలో కుక్క అడ్డు రావడంతో ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడి కూలీలకు తీవ్ర గాయాలవగా వారిని చికిత్స నిమిత్తం అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త సింహాద్రి రమేష్ బాబు ఆస్పత్రికి చేరుకొని బాధితులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కొల్లాల మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు

కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండల పరిధిలోని తుంగలవారిపాలెంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రజలకు ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ అభివద్ధి కార్యక్రమాల గురించి వివరిస్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆవనగడ్డ మాజీ సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు పర్చూ రీ దుర్గాప్రసాద్, పార్టీ నాయకులు మం డల రామ్మోహన్రావు, గంగు వరప్రసాద్, ఆ డప శ్రీనివాసరావు, ఘంటసాల రాజమోహన్రావు పాల్గొన్నారు.

సామాజిక మాధ్యమాలతో అప్రమత్తంగా ఉండాలి : ఎస్‌పి

ప్రజాశక్తి మచిలీపట్నంరూరల్ : సామాజిక మాధ్యమాలను వినియోగించేవారు అప్రమత్తంగా ఉండాలని లేని పక్షంలో వారి బ్యాంకు ఖాతాలోని నగదు అపహరణకు గురవుతుందని జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు పేర్కొన్నారు. మచిలీపట్నం లోని.స్థానిక పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ లో డిజిటల్, సైబర్ క్రైమ్, రహదారి భద్రత పై అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో డిజిటల్ అరెస్ట్ పేరుతో సైబర్ నేరగాళ్లు వద్దులు, పెద్దలను భయభ్రాంతులకు గురిచేసి వారి బ్యాంక్ ఖాతాలో నగదును దోచుకుంటున్నారన్నారు. ఫేస్బుక్ వాట్సాప్ ల ద్వారా నకిలీ ఖాతాలను క్రియేట్ చేసి వాటి నుంచి స్నేహితులు మాదిరిగా నగదు కోసం రిక్వెస్ట్ పెట్టి నగదు దోచుకుంటున్నారన్నారు. అందువల్ల ప్రతి విద్యార్థి సైబర్ క్రైమ్ పై అవగాహన పెంచుకొని సైబర్ వారియర్ గా పని చేస్తూ వారి కుటుంబాలను సమాజంలోని నిరక్ష్యరాశులను చైతన్య పరచాలన్నారు. అతివేగం అత్యంత ప్రమాదకరమని సరదా కోసం బైక్ కార్ రైడింగ్ లో తగు జాగ్రత్తలు పాటించకుండా వేగంగా వాహనాలు నడపరాదన్నారు. మచిలీ పట్నం డిఎస్పి సిహెచ్ రాజా, విద్యాలయ ప్రిన్సిపల్ శ్రీ మహమ్మద్ ఆసిఫ్ హుస్సేన్, పీజీటీలు జే సత్యనారాయణ, రెమ్యా,బి కృష్ణారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్‌పి గంగాధరరావు

రోడ్లపై పశువులను వదిలితే చర్యలు : డిఎస్‌పి

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : బందరు సబ్ డివిజన్ పరిధిలో రహదారి ప్రమాదాలను తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు బందరు డి.ఎస్.పి రాజా తెలిపారు. ఈ సందర్భంగా రోడ్లపై సంచరించే పశువుల వల్ల సంభవించే ప్రమాదాలను నివారించేందుకు, పశువుల యజమానులతో స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ రహదారులపై పశువులు స్వేచ్ఛగా తిరగడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, రాత్రి వేళల్లో స్పష్టంగా కనిపించకపోవడం వల్ల తీవ్ర ప్రమాదాలు సంభవిస్తున్నాయని వివరించారు. పశువులను నియంత్రణలో ఉంచడం ప్రతి యజమాని బాధ్యత అని, ఇందుకు సంబంధించి నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ దుర్గాప్రసాద్, మాజీ గ్రంథాలయ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్ , ఇతర ప్రముఖులు పశువుల యజమానులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఎస్‌పి రాజా

కార్డెన్ సెర్చ్‌లో వాహనాలు స్వాధీనం

చల్లపల్లిలో స్వాధీనం చేసుకున్న వాహనాలు

ప్రజాశక్తి-చల్లపల్లి : రాష్ట్రంలోనే అతిపెద్ద కాలనీగా పేరు పొందిన చల్లపల్లి నారాయణరావు నగర్‌లో చల్లపల్లి సిఐ కె ఈశ్వరరావు, అవనిగడ్డ సీఐ యువకుమార్ పర్యవేక్షణలో చల్లపల్లి ఎస్సై పివిపి సుబ్రహ్మణ్యం, నాగాయ లంక, కోడూరు, అవనిగడ్డ, మోపిదేవి, ఘంటసాల ఎస్సై లు, ట్రైనీ ఎస్సైలు పాల్గొని కార్టన్ అండ్ సెర్చ్ బుధవారం ఉదయం నిర్వహించారు. ఇంటింటి నీ సోదా చేసి వివరాలు తెలుసుకోవడంతో పాటు బైకులు,వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చల్లపల్లి సిఐ కె ఈశ్వరరావు మాట్లాడుతూ ఎలాంటి ఆధారాలు లేని 46 బైకులను, ఒక ఆటోను సీజ్ చేసినట్టు తెలిపారు. **ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ :** మచిలీ పట్నం ఇనుకుదురుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో డీఎస్పీ సి హెచ్ రాజా ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. సరైన పత్రాలు లేని 30 ద్విచక్ర వాహనాలు ఒక ఆటో ను స్వాధీనం చేసుకున్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** స్థానిక ఎన్‌టిఆర్ కాలనీలో బుధవారం తెల్లవారుఝాము నుండి డియస్‌పి ధీరజ్ వినీల్ ఆధ్వర్యంలో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డియస్‌పి ధీరజ్ వినీల్ మాట్లాడుతూ ఎన్‌టిఆర్ కాలనీలో అనుమానాస్పదంగా ఉన్న నలుగురు రౌడీషీటర్లును అదుపులోకి తీసుకున్నామన్నారు. ఈ సెర్చ్‌లో గుర్తింపు పత్రాలు లేని 25 బైక్‌లను స్వాధీనం చేసుకున్నామన్నారు. గుడివాడ ప్రాంతంలో అనుమానితులు, అసాంఘిక శక్తులు ఉంటే తమకు సమాచారం అందించాలన్నారు. సిఐలు, ఎస్‌ఐలు, 70 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పొక్లెయిన్ బకెట్ తగిలి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కోడూరు : పొక్లెయిన్ బకెట్ తగిలి వ్యక్తి మృతి చెందిన సంఘటన కోడూరు మండలం మందపాకల చింతకోళ్ల రహదారి పై చోటుచేసుకుంది. సేకరించిన వివరాలు ప్రకారం మందపా కల- చింత కోళ్ల ప్రధాన రహ దారి నిర్మాణ పనుల భాగంగా సైడ్ మార్జిన్ పనులు చేస్తున్న ప్రోక్లియన్ బకెట్ తగిలి అటుగా ద్విచక్ర వాహనంపై వెళ్తున్న మందపాకల గ్రామానికి చెందిన గాదే చలపతిరావు (43) అక్కడికక్కడే కుప్పకూలి పడిపోయారు. చలపతిరావును వెంటనే అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతురాలి భార్య గాదె ధనలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కోడూరు ఎస్సై చాణిక్య సంఘటన స్థలానికి వెళ్లి దర్యాప్తు చేపట్టి రోడ్డుపై ప్రయాణించే వారిని చూడకుండా నిర్లక్ష్యంగా పనిచేసి ఒక వ్యక్తి మృతికి కారణమైన వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. శవపరీక్ష అనంతరం మతదేహాన్ని దహన సంస్కారాల నిమిత్తం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

చలపతిరావు మృతదేహం

షాపులను తనిఖీ చేస్తున్న అధికారులు

ఎరువుల దుకాణాల్లో తనిఖీ

- 300 బస్తాలు స్వాధీనం

ప్రజాశక్తి-కోడూరు : కోడూరులో పలు ఎరువుల షాపులలో విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్, వ్యవసాయ అధికాలు తనిఖీలు నిర్వహించారు. మంగళవారం మధ్యాహ్నం నుంచి రాత్రి 10 గంటల వరకు నిర్వహించిన తనిఖీల్లో రూ.2,04,983 విలువ గల 12.645 మెట్రిక్ టన్నుల (300 బస్తాలు) ఎరువులు సీజ్ చేసినట్లు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి వి.కిరణ్ కుమార్ తెలిపారు. వేంకటేశ్వర ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, శ్రావణి ఫెర్టిలైజర్స్ షాపుల యజమానులు ఇన్వాయిస్ చూపించలేకపోవటం , బిల్స్ రాయకపోవడం, ఈపాస్ మెషీన్ ఆన్లైన్, స్టాక్ రిజిస్టర్, నిల్వ స్టాక్ ట్యాలీ కాకపోవటం వలన సీజ్ చేయటం జరిగిందన్నారు. దుకాణాలపై కేసు నమోదు చేశామన్నారు. వీరితోపాటు కోడూరు మండల వ్యవసాయ అధికారి యం.శ్రీధర్ వారి బందం పాల్గొన్నారు.

ఎరువులకు కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు : ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి-పామర్రు : రైతులకు ఎరువులను సక్రమంగా అందించని డీలర్లపై చర్యలు తీసుకోవాలని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అధికారులకు సూచించారు. బుధవారం పామర్రులోని మన గ్రోమోర్ ఎరువుల దుకాణాన్ని అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. అక్కడ ఎరువుల నిల్వలను అమ్మకాల రేట్లను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో మరి ముఖ్యంగా పామర్రు నియోజకవర్గంలో రైతాంగం ఎక్కువగా ఉన్నారని వారికి కావలసిన ఎరువులు అమ్మకుండా ఇబ్బందులకు గురి చేస్తూ ఎరువుల కత్రిమ కొరతను సష్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులు ఆదేశించారు. సంబంధిత జిల్లా అధికారులతో ఫోన్లోమాట్లాడి రైతులకు స్టాక్ ను అందు బాటులో ఉంచాలని, తమ నియోజకవర్గంలో పర్యవేక్షణకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కష్ణాజిల్లా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరిపల్లి గణేష్, మండల వ్యవసాయ అధికారి శివ నాగరాణి, గ్రోమోర్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసంతో జీవితంలో ఎదగాలి

- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

ప్రజాశక్తి-ఉంగుటూరు : ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం భవిష్యత్ నిర్మాణానికి దారిదీపాలని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు అన్నారు. బుదవారం మండలంలోని ఆత్కూరు స్వర్ణభారత్ ట్రస్ట్ లో వివిధ విభాగాలలో శిక్షణ పొందుతున్న వారితో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలన్న ఆయన, నైపుణ్యాభివృద్ధితో జీవితంలో ఉన్నతిని సాధించవచ్చని పేర్కొన్నారు. ఏ వత్తి చిన్నది కాదని, నైపుణ్యాభివద్ధి ద్వారా ప్రతి రంగంలోనూ ఉన్నత శిఖరాలను అందిపుచ్చుకోవచ్చని పేర్కొన్నారు. ప్రయాణం ప్రారంభించనంత వరకూ ఆ మార్గం అసాధ్యంగానే తోస్తుందని, నైపుణ్యం సాధించి, రెట్టించిన ఉత్సాహంతో ముందుకు సాగితే సాధించలేనిది ఏదీ లేదన్న అన్నారు. స్వయం సమద్ధి మీద యువత దష్టి కేంద్రీకరించాలని సూచించారు. ఉద్యోగం కోసం ప్రయత్నించడం కంటే... నలుగురికీ ఉద్యోగాలు అందించే విధంగా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా యువత మారాలని ఆకాంక్షించారు. ఇందు కోసం ఆయా రంగాల్లో ప్రావీణ్యం సంపాదించాలని సూచించారు. ప్రస్తుతం యువత స్మార్ట్ ఫోన్ల ద్వారా కాలాన్ని వధా చేయడమే కాకుండా, శారీరక - మానసిక రుగ్మతలకు లోనవుతున్నారని అన్నారు. ఈ పరిస్థితిలో మార్పు రావాలంటే పుస్తక పఠనం పెంపొందించుకోవాలని వెంకయ్యనాయుడు సూచించారు.

మాట్లాడుతున్న వెంకయ్యనాయుడు

సాయం అందజేత

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు బస్ స్టాండ్ వద్ద ఆర్టిసి బస్సు ఢీకొట్టిన రోడ్డు ప్రమాదంలో కంకిపాడు లాకు రోడ్డుకు చెందిన రిక్షా కార్మికుడు బోళా కృష్ణ అనే టిడిపి కార్యకర్త మృతిచెందడం బాధాకరమని కంకిపాడు మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి యలమంచిలి భార్గవ రామ్ (బాబీ) విచారం వ్యక్తం చేశారు. బుధ వారం బోళా కృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సాయంగా ఐదు వేలు అందించారు. ఈ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అన్నే రామారావు, కొండా నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

తాగునీటి పథకాల నిర్వహణపై దృష్టి : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ: స్వచ్ఛమైన తాగునీటిని పొందడం ప్రజల హక్కు అని.. ఎన్‌టీఆర్ జిల్లా వ్యాప్తంగా తాగునీటి సరఫరాలో ఎక్కడా సమస్యలు తలెత్తకుండా నిరంతర పర్యవేక్షణతో అప్రమత్తంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. బుధవారం కలెక్టర్ లక్ష్మీశ క్యాంపు కార్యాలయంలో గ్రామీణ నీటి సరఫరా (ఆర్‌డబ్ల్యూఎస్)పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం జిల్లాలో నీటి వనరులు, తాగునీటి సరఫరా వ్యవస్థలపై చర్చించి.. గుర్తించిన సమస్యల పరిష్కారానికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ప్రజల అవసరాలకు అనుగుణంగా తాగునీటిని సరఫరా చేయడంలో ఇబ్బందులు లేకుండా చూడాలని, ఇందుకు క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. 104 ఆవాసాలకు తాగునీటిని అందించే మైలవరం సమగ్ర రక్షిత మంచినీటి (సీపీడబ్ల్యూ) పథకంతో పాటు జిల్లాలోని మొత్తం 19 సీపీడబ్ల్యూ పథకాల ద్వారా నిరంతరం తాగునీటి సరఫరాలో సమస్యలు ఎదురుకాకుండా అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ఏవైనా సాంకేతిక సమస్యలు ఉంటే ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ (ఓ అండ్ ఎం) పెండింగ్ పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేయడం, బిల్లుల చెల్లింపులు, అవసరమైన మరమ్మతులు చేయడం, పైపులైన్ల లీకేజీలు వంటివి లేకుండా చూడటం, పంపు హౌస్, మోటార్లు సక్రమంగా పనిచేసేలా చూడటం వంటివాటిపై క్షేత్రస్థాయిలో నిరంతర సమీక్షలు అవసరమని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.సమావేశంలో జెడ్‌పీ సీఈవో కె.కన్నమనాయుడు, గ్రామీణ నీటి సరఫరా ఎస్‌ఈ ఎస్.విద్యాసాగర్, డీఈ వి.రవికుమార్, ఏఈ దయానంద్, కాంట్రాక్టర్ వి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

పాఠశాలకు బీరువా వితరణ

ప్రజాశక్తి-జి.కొండూరు : మండలంలోని చెవుటూరు గ్రామానికి చెందిన బండారు వాసు చెవుటూరు ప్రాథమిక పాఠశాలకు పది వేల రూపాయలు విలువ గలిగిన ఐరన్ బీరువాను బహుకరించారు.. బండారు వాసు సతీమణి రమాదేవి, కుమారుడు నవీన్ తేజ, కోడలు శైలజ బుధవారం పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయురాలు ఆవుల రమాదేవికి బీరువాను అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి సోలా రాఘవరాజు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని లక్ష్మి పాల్గొన్నారు.

యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన

ప్రజాశక్తి-మైలవరం: స్థానిక లక్కిరెడ్డి బాల్రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో మైలవరం పోలీస్ శాఖ సంయుక్త సహకారంతో బుధవారం యాంటీ ర్యాగింగ్ డ్రగ్ అబ్యూస్ పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఏసీపి వై.ప్రసాదరావు మాట్లాడుతూ ర్యాగింగ్ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని అందరితో కలిసిమెలిసి ముందుకు వెళ్లాలని కష్టపడి ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తద్వారా తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ దాడి చంద్రశేఖర్, కళాశాల ప్రిన్సిపల్ అప్పారావు, ఎస్సై ఏవి కృష్ణారెడ్డి, దుర్గా భవాని, జాతీయ సేవా పథకం అధికారి శివ హరిప్రసాద్ పాల్గొన్నారు.

బాదంతో చక్కటి ఆరోగ్యం

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: పండుగల సందర్భంగా ప్రతి ఒక్కరికీ ఆరోగ్యం గురించి అవగాహన కల్పించేందుకు బాదం తో చేసిన మిఠాయిలు, అందించాలని ప్రముఖ పోషకాహార నిపుణులు డాక్టర్ ఎం.రాజేష్ అన్నారు. ఎం. జీ. రోడ్డులోని ఓ హోటల్లో ఆరోగ్యం-ఆహారం అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాదం తీసుకోవడం వలన చక్కటి ఆరోగ్యంతో పాటు మంచి పోషకాలు ఉంటాయన్నారు. ముఖ్యంగా : పండుగ సీజన్ సందర్భంగా బాదం మిఠాయిలు బహుమతిగా అందిస్తే మన బంధువులకు ఆరోగ్యం గురించి అవగాహన కల్పిస్తున్నట్లు అవ్రతుండని అన్నారు. పండుగలు తరచుగా ఆనందకరమైన భోజనం, తీపి వంటకాలతో వస్తాయని, ఆ ఆనందాన్ని బుద్ధిపూర్వక ఎంపికలతో సమతుల్యం చేసుకోవడం ముఖ్యం అని తెలిపారు. ఈ రక్షా బంధన్ వేళ, కాలిఫోర్నియా బాదం వంటి పోషకమైన ఆహారాలను మీ రోజువారీ ఆహారంలో చేర్చడం ద్వారా వేడుకలను మరింత అర్థవంతంగా మార్చు కోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు తమ సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు.

జడ్‌పి పాఠశాలకు వితరణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జగ్గయ్యపేట పట్టణానికి చెందిన వేముల అనిత కుమార్తె రితిక స్వరాజ్ సిఎఆర్‌ఈఎస్ ఫౌండేషన్ సీఈఓ, ఫౌండర్‌గా ఉన్నారు. ఫౌండషన్ ద్వారా జగ్గయ్యపేట పట్టణంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 18,500 రూపాయలు విలువ చేసే ఇన్వెటర్, 9,500 విలువ చేసే వాటర్ డిస్పెన్సర్, 12,600 విలువ చేసే ఉపాధ్యాయుల టేబుల్స్ మొత్తం 40,600 విలువ గల వస్తువులను బుధవారం స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య చేతుల మీదుగా స్కూలు యాజమాన్యానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కె.హేమామాధవి, చంద్రశేఖర్, కావేటి కృష్ణ, మార్తి అచ్చయ్య, కావేటి కోటి, గోపి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు బాగు చేయాలని ఆందోళన

ప్రజాశక్తి-విస్సన్నపేట: కొండపర్వ గ్రామంలో మెయిన్ రోడ్డు గోతులతో అస్తవ్యస్తంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం విస్సన్నపేట మండల కార్యదర్శి విస్సంపల్లి నాగరాజు మాట్లాడుతూ కొండపర్వ ప్రధాన రహదారి గోతులతో అస్తవ్యస్తంగా వారి ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. చాట్రాయి మండలంలో ఉన్న చాలా గ్రామాల నుంచి ప్రజలు, విద్యార్థులు వివిధ రకాల చిన్న సన్నకారు రైతులు, వ్యాపారస్తులు వివిధ రకాల పనుల నిమిత్తం విసన్నపేటకు రావడానికి కొండపర్వ గ్రామం మీదుగా వస్తుంటారని, నిత్యం రద్దీగా ఉండే కొండపర్వ ప్రధాన రహదారి గుంతలమయంతో ప్రజల అవస్థలు పడుతున్నారని తెలిపారు. మంత్రి కొలుసు పార్థసారథికి ప్రజలు మొకపెట్టుకున్నా బాగు చేయడంలేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఆడిమిల్లి కిషోర్, కరెడ్ల ధనలక్ష్మి, సామాజిక కార్యకర్త బోట్ల శివసత్యనారాయణ, వెంకటేశ్వరమ్మ, మరీదు వెంకటరత్నం, సిహెచ్.మధు పాల్గొన్నారు.

ఎగువ నుంచి పోలంపల్లికి వరద

ప్రజాశక్తి-వత్సవాయి: ఎగువ ప్రాంతాలైన వరంగల్, ఖమ్మంలలో కురుస్తున్న వర్షాలకు వరద నీరు భారీగా వస్తుంది. దీంతో పోలంపల్లి వద్ద చెక్ డ్యాము వద్ద వరద ఉధృతి కొనసాగుతుంది. లింగాల బ్రిడ్జి వద్ద నాలుగడుగుల దిగువుగా వరద ప్రవహిస్తోంది. మునేరుకు వరద వస్తుండటంతో ఆయకట్టు రైతులు వరి నాట్లు ముమ్మరంగా వేస్తున్నారు.

రూ.1.50 లక్షలు చోరీ

ప్రజాశక్తి-వత్సవాయి: బైకు ట్యాంకు కవర్లో పెట్టిన నగదు చోరీ అయిన ఘటన పెనుగంచిప్రోలులో చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు ఆ గ్రామానికి చెందిన జిడ్డు రామయ్య ఇంటిముందు బైకు లోపలికి వెళ్లి వచ్చే సరికి ట్యాంకు కవర్లో పెట్టిన రూ.150 వేల లక్షలు గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. దీంతో బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పిఎసిఎస్ అధ్యక్షుల నియామకం

ప్రజాశక్తి-మైలవరం: మండలంలోని పలు పిఎసిఎస్‌లకు త్రిసభ్య కమిటీ చైర్మన్‌లను నియమించారు. పుల్లూరు పిఎసిఎస్ త్రిసభ్య కమిటీ చైర్మన్గా వజ్రాల సురేష్ కుమార్ రెడ్డి, చంద్రగూడెంకు మోర్ల వెంకట రోషాలు, చంద్రాలకు రాయల సత్యబాల కుమారి, వెల్వడంకు పురమ సతీష్‌కుమార్, తోలుకోడుకు కే.వెంకటేశ్వరరావులను నియమించారు. మొత్తం మండలంలో ఏడు పిఎసిఎస్‌లు ఉండగా మొదటి విడతగా గతంలో మైలవరం, మురుసుమల్లి పిఎసిఎస్ త్రిసభ్య కమిటీ చైర్మన్లను ప్రకటించారు.

సిఎం సహాయ నిధి పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

జగ్గయ్యపేట, వత్సవాయి మండలంలో వివిధ అనారోగ్య కారణాలతో చికిత్స పొందిన నలుగురు లబ్ధిదారులకు సిఎంఆర్‌ఎఫ్ నుంచి మంజూరైన 1,27,095 రూపాయల విలువ గల చెక్కులను ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను స్వగృహంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, పోచవరం గ్రామ సర్పంచ్ లేళ్ల హరికృష్ణారెడ్డి, జనసేన నాయకులు అవాల భవానీ ప్రసాద్, ఈమని కిషోర్ కుమార్ పాల్గొన్నారు.

నులి పురుగుల నివారణ మాత్రలు అందజేత

ప్రజాశక్తి-పెదపారుపూడి(గుడివాడ): బాల బాలికలలో రక్త హీనతను తగ్గించి పోషకాహార గ్రాహ్యతను పెంచడానికి నులిపురుగుల నిర్మూలన దోహదం చేస్తుందని పెదపారుపూడి డిప్యూటీ ఎంపీడీఓ వంగా శ్రీనివాస్ అన్నారు. ఈనెల 12 వ తేదీ జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని 1 నుండి 19 సంవత్సరాల బాలబాలికలకు అవసరమైన డీ వార్మింగ్ మాత్రలను బుధవారం మండల వైద్యాధికారులతో కలిసి ఎంఈఓ, ఐసిడిఎస్ సూపర్వైజర్‌లకు అందజేశారు. యలమర్రు పిహెచ్‌సీ వైద్యాధికారి డా.రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ మండలంలోని 1నుండి 19 సంవత్సరాల పిల్లలకు ఈ నెల 12 న నులిపురుగుల నిర్మూలనమాత్రలు వేయడం జరుగుతుందని, ఆరోజు అవకాశం లేని వాళ్లకు ఈ నెల 20 వ తేదీన మ్యాప్ అప్ రోజున వేస్తామన్నారు. అనంతరం నులిరుగుల నిర్మూలన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పెదపారుపూడి పిహెచ్‌సి వైద్యాధికారి డా. శ్రావిక, ఎంఈఓ-2 సురేష్, ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు అరుణ కుమారి, ఎంపిహెచ్ఇవోలు చంద్రశేఖర్, నగేష్, అంకిరెడ్డి, కళ్యాణ్ పాల్గొన్నారు.

విద్యుత్ భారాలపై నిరసనలు

ప్రజాశక్తి-మైలవరం: పెంచిన విద్యుత్ సర్దుబాటు ఛార్జీలను రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లను తొలగించాలని డిమాండ్ చేస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక నూజివీడు రోడ్డులో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్.సుధాకర్, ఐలు నాయకులు రావూరి రమేష్‌బాబు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లను బిగిస్తే పగలగొట్టాలని పిలుపునిచ్చిన మంత్రి లోకేష్ నేడు అదే మీటర్లను బిగించాలని ఆదేశాలివ్వడం ప్రజల్ని మోసం చేయడమేనన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు ఎం.శ్రీనివాసరావు, సురేష్‌బాబు, ఎస్ ఇసాక్, సురేష్, రావుల సుబ్బారావు, లంక వెంకటేశ్వరరావు, గంటా శివ పాల్గొన్నారు. **వత్సవాయి:** విద్యుత్ స్మార్ట్ మీటర్లు పెట్టొద్దని, సర్దుబాటు ఛార్జీలు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వత్సవాయిలో విద్యుత్తు శాఖ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. విద్యుత్ భారాలు, స్మార్ట్ మీటర్లతో ప్రజలపై పడుతున్న భారాలను ప్ల కార్డుల ద్వారా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు చిరుమామిళ్ల హనుమంతరావు, సిఐటియు మండల కార్యదర్శి బి రాము, కంచర్ల కొండయ్య, పెంటి కోటేశ్వరావు పెంట్యాల శ్రీను, సుందర్ రావు, కోటయ్య భోదరాజు, గంగుల ఎంకయ్య కూరపాటి వెంకటి, కందుల జాని కోటయ్య పాల్గొన్నారు. **ఎ.కొండూరు:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన విద్యుత్ అదనపు చార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్లు పెట్టొద్దని, విద్యుత్‌ను అదానికి అప్పగించొద్దని, సెకీ ఒప్పందాన్ని రద్దు చేయాలని కోరుతూ కంభంపాడులో సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పి.ఆనందరావు, నాయకులు ఆళ్ల అమ్మిరెడ్డి, రావుల రామకృష్ణ, సిఐటియు మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరావు పాల్గొన్నారు. **జి.కొండూరు:** మండలంలోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. విద్యుత్ అధికారి షఫీకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జిల్లా కన్వీనర్ పగడాల వీరాంజనేయులు, సుంకర ప్రసాద్, పజ్జూరి శివ, పత్తిపాటి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

జి..కొండూరులో...

మైలవరంలో...



వత్సవాయిలో...

భగ్గుమంటున్న కూరగాయల ధరలు..

ప్రజాశక్తి-గన్నవరం : శ్రావణ మాసం కావడంతో కూరగాయలు, పండ్లు, ఫలాల ధరలకు రెక్కలు వచ్చాయి. ఒక్కసారిగా డిమాండ్ పెరగడంతో కూరగాయల ధరలు 40 శాతం, ఫలాల ధరలు 50 శాతం మేర పెరిగిపోయాయి. శ్రావణ మాసంలో అధిక శాతం కుటుంబాలు మాంసాహారానికి దూరంగా ఉంటారు. దీంతో శ్రావణ మాసంలో కోడి, మేక మాంసాలకు డిమాండ్ పడిపోతుంది. సాధారణంగా ఉపవాసాలుండే ఈ కుటుంబాల్లో పురుషులు మద్యం కూడా ముట్టుకోరు.

అదేవిధంగా ప్రతీ సోమ, శుక్రవారాల్లో ఉపవాసాలు, పూజల కారణంగా పండ్లు, ఫలాలకు డిమాండ్ పెరిగిపోతుంది. ఈసారి శ్రావణ మాసంలో కూరగాయలు, పండ్లు, ఫలాల ధరలు అమాంతం చుక్కలను తాగుతున్నాయి. ఈ ఏడాది జూలైలో భారీగా కురిసిన వర్షాల వల్ల కూరగాయ తోటలు దెబ్బతిన్నాయి. వెంకట నరసింహపురం, ముస్తాబాద్, సూరంపల్లి చనుపల్లి వారి గూడెం, కేసరపల్లి, గన్నవరం గ్రామాల్లో టమాటా, దోసకాయ, బీరకాయ తోటలు వేస్తారు. వర్షాలకు తోటలన్నీ దెబ్బ తినడంతో ఫలితంగా కూరగాయల ధరలు పెరిగాయని చెప్తున్నారు. ప్రస్తుతం గన్నవరం మార్కెట్లో 20 కూరగాయ దుకాణాలు ఉన్నాయి. రైతు బజార్లో 60 వరకు ఉన్నాయి. గన్నవరం మార్కెట్లో కూరగాయ ధరలు ఎక్కువగా ఉన్నాయని అంటున్నారు. రైతు బజార్లో కొద్దిగా తక్కువ ఉంటుంది. పేరు ఏమైనా టమాటా కిలో 50, బీరకాయ 60 , బెండకాయ 40, వంకాయ 40, బంగాళదుంప 40, క్యారెట్ 70, దొండకాయ 40, పచ్చిమిర్చి 150 వరకు ధరలు ఉన్నాయి. ఈ ధరలతో సామాన్యులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

ఇలాగే ఉంటే...మరింత పైపైకి...

రెండు నెలలు స్థిరంగా కూరగాయలు, ఉల్లి, బంగాళదుంపలు, టమాటాలు, ఆకు కూరల ధరలు స్థిరంగా ఉంటుండటంతో కొద్దిగా ఊపిరి పీల్చుకుంటున్న ప్రజలకు, అకాల వర్షాలు, ధరల పెరుగుదలతో బెంబేలెత్తిపోతున్నారు. కొరత కారణంగా వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరల ధరలు ఇప్పటికే 20 శాతం పెరిగాయి. హెూల్సేల్ మార్కెట్లో 10 శాతం పెరగ్గా, రిటైల్ వ్యాపారులు 20 శాతం మేర పెంచారు. అలాగే పండ్లు, ఫలాల ధరలు హెూల్సేల్ మార్కెట్లో 15 శాతం పెరగ్గా రిటైల్లో 20 శాతం మేర ధరలు పెంచాల్సి వచ్చిందని చిరు వ్యాపారులంటున్నారు.

ప్రభుత్వం స్పందించాలి : సిపిఎం

కూరగాయల ధరలు అందుబాటులో ఉంచేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు కోరారు. నిత్యవసరాల వస్తువులతో పాటు కూరగాయల ధరలు ఎక్కువగా ఉండటంతో సామాన్య ప్రజలు తీవ ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. ప్రభుత్వం ఆదేశాలు ఇస్తే అధికారులు దాడులు నిర్వహించి ధరలు అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. గన్నవరం మార్కెట్లో ఆ విధంగా చర్యలు తీసుకోవాలని విన్నవించారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-కంకిపాడు : తాడిగడప మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు ఎంఎల్ఎ బోడేప్రసాద్ శంకుస్థాపన బుధవారం చేశారు. పోరంకి సాయిబాబా గుడి వెనకరోడ్డుకి 20 లక్షల రూపాయలు, యనమలకుదురులో వాటర్ ప్లాంట్ రోడ్డుకి 22 లక్షల రూపాయలు నిధుల కేటాయింపుతో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చినఅనతి కాలంలోనే సుమారుగా 150 కోట్ల రూపాయలు తాడిగడప మున్సిపాలిటీ పరిధి అభివద్ధికై ఖర్చుపెట్టనున్నామన్నారు. కానూరు పరిధిలోని మూడు మాస్టర్ ప్లాన్ రోడ్లు, మున్సిపల్ పరిధిలోని యనమలకుదురు, కానూరు పోరంకి, తాడిగడప నాలుగు గ్రామాలకి సంబంధించి 9 కోట్ల రూపాయలు సిఆర్డిఎ ఫండ్స్ ద్వారా శంకుస్థాపన చేశామని వివరించారు. తాడిగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఉత్సవంలో పాల్గొన్న ఎంఎల్ఎ యార్లగడ్డ

ఘనంగా ఆలయ ప్రతిష్టా మహోత్సవం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం యాదవుల రామాలయం దగ్గర శ్రీకృష్ణుని దేవాలయం ప్రతిష్ట మహెూత్సవం అంగరంగ వైభవంగా బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, ప్రముఖ పారిశ్రామికవేత్త గూడపాటి తులసి మోహన్, సిఐ శివప్రసాద్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాదవ అభివృద్ధి సంఘం నాయకులు చిమట గంగాధర రావు, చిమట రవివర్మ, ఢిల్లీ సురేంద్రబాబు, పిన్నిబోయిన శ్రీనివాసరావు, చిమట శ్రీనివాసరావు, సన్నాల రమేష్, గంపా రాజేష్, చిన్న, గోపి, చిమట నాగరాజు తదితరులు పాల్గొన్నారు. 10 వేల మంది భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు.

సిపిఆర్‌పై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - గుడివాడ : సిపిఆర్ (కార్డియో పల్మనరీ రీససిటేషన్) ప్రథమ చికిత్సపై ప్రతివారు అవగాహన కలిగి ఉండాలని విజయవాడ రమేష్ హాస్పిటల్స్ క్రిటికల్ కేర్ హెచ్ఓడి డాక్టర్ ఎం ధర్మేంద్రకుమార్ పేర్కొన్నారు. బుధవారం రోటరీ క్లబ్ గుడివాడ ఆధ్వర్యంలో స్థానిక ఆదిత్య డిగ్రీ కాలేజీ విద్యార్థినీ విద్యార్థులు 150 మందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండెపోటుతో కింద పడిపోయిన వారికి సిపిఆర్ అనే కత్రిమ శ్వాస అందించడం ద్వారా జీవితాన్ని అందించవచ్చని తెలిపారు. రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు యలమంచిలి నాగేశ్వరరావు, గుళ్ళపల్లి కిరణ్ బాబు, అసిస్టెంట్ గవర్నర్ ముళ్ళపూడి రమణమూర్తి పాల్గొన్నారు.

భవిత కేంద్రం సందర్శన

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లిలో భవిత కేంద్రాన్ని సమగ్ర శిశు అడిషనల్ ప్రాజెక్ట్ కో- ఆర్డినేటర్ ఆర్ కుముదిన్ సింగ్ బుధవారం సందర్శించారు. దివ్యాంగ విద్యార్థులకు అందుతున్న పథకాలు, అలవెన్సులు గురించి అడిగి తెలుసుకున్నారు. దివ్యాంగ విద్యార్థులతో తయారు చేసిన చాక్పీస్ మేకింగ్ క్రాఫ్ట్ ఐటమ్స్‌ను పరిశీలించి విద్యార్థులను ప్రశంసించారు. భవిత కేంద్రాలకు సంబంధించిన రికార్డులను రిజిస్టర్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ కోఆర్డినేటర్ రామకృష్ణ, టిసిఎస్ పవన్, ఎమ్మార్పీలు ఎస్.లక్ష్మి, ఎన్. గౌరీలు పాల్గొన్నారు.

కొండలమ్మ దేవస్థానం ఆదాయం రూ. 17.75 లక్షలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరం గ్రామంలో ఉన్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలోని భక్తులు సమర్పించిన కానుకల హుండీల లెక్కింపు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. 41 రోజులకుగాను 17 లక్షల 75 వేల 841 వందలు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి ఆకుల కొండలరావు తెలిపారు. భోగిరెడ్డిపల్లి కార్యనిర్వహణా ధికారి అరుణ గ్రేడ్-1, గ్రూప్ సూపర్వైజర్ మచిలీపట్నం వారి పరివేక్షణలో కొండలమ్మ అమ్మవారి దేవస్థాన ఇ.ఓ గుడ్లవల్లేరు పోలీసు సిబ్బంది, వడ్లమన్నాడు ఇండియన్ బ్యాంక్ సిబ్బంది సమక్షమున తెరిచి లెక్కించగా మొత్తం 41 రోజులకు గాను నోట్లు ద్వారా రూ.16,16,601 లు, చిల్లర ద్వారా రూ.1,59,240లు వెరసి రూ.17,75, 841లు, అమ్మవారికి బంగారం అక్షరాల 27 గ్రాములు, వెండి కేజీ 206 గ్రాముల వచ్చినట్లు తెలిపారు హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది, మచిలీపట్నం, వుయ్యూరు, వేమవరం సేవా సమితి వారు వేమవరం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

హుండీలు లెక్కిస్తున్న సిబ్బంది

అలాగే కొండలమ్మ అమ్మవారిని ఎపిఎస్ డబ్ల్యూసి చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, గౌడ కార్పొరేషన్ చైర్మన్ గురుమూర్తిలు బుధవారం అమ్మవారి దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు శేష వస్త్రంతో సత్కరించి ప్రసాదాలు అందజేశారు.

చెక్కు అందజేస్తున్న చలసాని ఆంజనేయులు

పాడి రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత : చలసాని

ప్రజాశక్తి-గన్నవరం : హనుమాన్ జంక్షన్ క్లస్టర్ పరిధిలోని కాకాని కళ్యాణ మండపంలో 2025 - 2026 ఆర్థిక సంవత్సరానికి గాను మొదటి విడత నాలుగు నెలల 10 శాతం బోనస్ 1,79,77,852 రూపాయల చెక్కులను 135 పాల సంఘముల అధ్యక్షులకు , వేతన కార్యదర్శులకు కృష్ణామిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు చేతులమీదుగా బుధవారం పంపిణీ చేశారు. పాడి రైతుల అభివద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. విజయ సంస్థ మనుగడ కోసం అహర్నిశలు పాటుపడుతున్నామని చెప్పారు. రెగ్యులర్గా గ్రామాల్లో పాల కేంద్రాలను విసిట్ చేసి రైతులతో ముఖాముఖి పాల్గొని మాట్లాడటం ద్వారా వారి సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఫీడ్ కమిటీ సభ్యులు పిన్నమనేని లక్ష్మీప్రసాద్ , క్లస్టర్ మేనేజర్ మాగంటి హరిబాబు , వివిధ సంఘ అధ్యక్షులు , వేతన కార్యదర్శులు , సూపర్వైజర్ లు పాల్గొన్నారు .

విపత్తులపై ఎన్‌డిఆర్ఎఫ్ అవగాహన

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండల పరిధిలోని పులిగడ్డ గ్రామపంచాయతీ పరిధిలో గల పల్లెపాలెంలో ఎన్‌డిఆర్ఎఫ్ బృందం అసిస్టెంట్ కమాండర్ కిరణ్ కుమార్ గ్రామస్తులకు విపత్తుల వల్ల కలిగే నష్టాల నుండి ప్రజలు ఏ విధంగా రక్షించుకోవాలనే దానిపై అవగాహన నిర్వహించారు. విపత్తుల సంభవించినప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండి ధైర్యంగా ఉండాలని కోరారు. అదేవిధంగా అధికారులకు గ్రామ సర్పంచ్ కు ప్రజ లు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రతి కుటుంబానికి చాపలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కే నాగమల్లేశ్వరరావు, గ్రామ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్, వైస్ ఎంపీపీ పులిగడ్డ పి చ్చే శ్వరరావు, గ్రామ ఉపసర్పంచ్ మండలి వెంకటేశ్వం ్రావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** ఎన్‌డిఆర్ఎఫ్ ఆధ్వర్యంలో ఆముదాల లంకలో బుధవారం సింథటిక్ మ్యాట్స్ పంపిణీ చేశారు. ఎన్‌డిఆర్ఎఫ్ అసిస్టెంట్ కమాండర్ ఏ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో రేషన్ కార్డు ఉన్న కుటుంబానికి ఒక్కొక చొప్పున పంపిణీ చేశారు. ఆర్ ఐ ఘంటసాల కష్ణమోహన్, విఆర్ఓ పెనుమూడి వెంకటేశ్వర్రావు, కార్యదర్శి తిరుమలేష్ పాల్గొన్నారు.

అవనిగడ్డలో అవగాహన కల్పిస్తున్న అధికారులు

నేత్ర దానం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ పంచాయతీ శివారు బందలాయి చెరువు గ్రామానికి చెందిన కృష్ణ తులసమ్మ(86) వృద్ధాప్యంతో మరణించగా ఆవిడ కళ్ళను కుటుంబ సభ్యులు దానం చేశారు. ఆమె కుమారులు తుంగల దశరధ రాంబాబు, తుంగల పూర్ణచంద్రరావు, తుంగల లంకేశ్వరరావు, తుంగల తాండవ కృష్ణల సహకారంతో నేత్రదానం చేశారు. ఎల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రి నుంచి మహేష్ నేత్రాలు సేకరించారు.

కృష్ణ తులసమ్మ (ఫైల్)

15న అంబేద్కర్ విగ్రహానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - గుడివాడ : దళితులు ఎంతో కాలంగా నెహ్రూచౌక్‌లో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు కోసం ఎదురు చూస్తున్న సమయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము చొరవతో ఈ నెల 15న ఏర్పాటు చేస్తున్నట్లు టిడిపి రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళీ తెలిపారు. బుధవారం స్థానిక ఏలూరురోడ్డులోని టిడిపి కార్యాలయం ప్రజావేదికలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మార్కెట్ యార్డు చైర్మన్ చాట్రగడ్డ రవి, మాజీ సర్పంచ్ అందుగుల ఏసుపాదం, డొక్కుమాల శ్రీకాంత్, గడ్డం ప్రకాష్‌దాసులతో కలసి వాసే మురళీ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో దళిత సంఘాలకు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఇచ్చిన హామీని నిలబెట్టుకునేందుకు ఈ నెల 15న అంబేద్కర్ విగ్రహం శంకుస్థాపన ఆయన చేతుల మీదుగా జరుగుతుందన్నారు.

ప్రతి ఉద్యోగి జావాబుదారీగా పనిచేయాలి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - గుడివాడ : ఉద్యోగులందరూ ప్రజలకు జవాబుదారీగా పని చేయాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. బుధవారం ఓ ఫంక్షన్ హాల్‌లో ప్రత్యేకంగా మున్సిపల్ అధికారులు, సచివాలయం సిబ్బందితో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావుతో కలసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను మరింత పారదర్శకంగా పరిష్కరించేందుకే జావాబుదారిగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్, ఎం.ఈ. ప్రసాద్, మున్సిపల్ సిబ్బంది, పాల్గొన్నారు.

ఆర్థిక భద్రతకు భరోసా ఎల్ఐసి

ప్రజాశక్తి-తిరువూరు: దేశ అంతర్గత ఆర్థిక భద్రతలో ఎల్ఐసి ప్రధాన పాత్ర పోషిస్తుందని భారతీయ జీవిత భీమా సంస్థ (ఎల్ఐసి)

సీనియర్ డివిజనల్ మేనేజర్ డాక్టర్ జి.సుధాకర్ బాబు తెలిపారు. ఎల్ఐసి శాటిలైట్ కార్యాలయం తిరువూరులో ఏర్పాటు చేసి 17 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం నిర్వహించిన 17వ వార్షికోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 14 లక్షల మంది ఎల్ఐసి ఏజెంట్లు ప్రజల ఆర్థిక అవసరాలకు దండుగా నిలుస్తూ దేశాభివద్ధిలో కీలక భాగస్వా ములుగా ఉంటున్నారని కొనియాడా రు. దేశంలో ఎన్నో ఇన్సూరెన్స్ కంపెనీలు ఉన్నా యని, అవి వాటి అవసరాల కోసమే పని చేస్తాయి తప్ప దేశ ఆర్థిక భద్రతకు ఉపయోగ పడవని, ఎల్ఐసి ఒక్కటే ఉపయోగపడుతుం దన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం శాటిలైట్ కార్యా లయం వార్షికోత్సవం సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ రమేష్ ఏర్పాటు చేసిన కాంపిటెషన్‌కు అనుగుణంగా పాలసీలు చేసిన ఏజెంట్లను సుధాకర్‌బాబు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నూజివీడు బ్రాంచ్ మేనేజర్ సుధాకర్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

గరుడ మార్ట్ సేవలు విస్తరణ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఇప్పటివరకు కర్ణాటకలో ఉత్పత్తి ప్రారంభించిన గరుడ మార్ట్ సేవలను ఆంధ్రప్రదేశ్‌లో కూడా

విస్తరించనున్నట్లు ఆ సంస్థ చైర్మన్ ఆర్.వెంకటరమణ తెలిపారు. విజయవాడలో బుధవారం హోటల్ నోవాటెల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎల్ ఈ డి టీవీలు, వాషింగ్ మెషీన్లు, రిఫ్రిజిరేటర్లు వంటి గృహోపకరణ ఉత్పత్తుల మ్యానుఫ్యాచరింగ్ యూనిట్‌ను ఇక్కడ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సుమారు 100 కోట్లతో సత్య సాయి జిల్లాలో యూనిట్ ప్రారంభించి రాష్ట్ర వ్యాప్తంగా తమ ఉత్పత్తులు అందించనున్నట్లు తెలిపారు. 2017 లో గరుడ మార్ట్ ను బెంగుళూరు లో ఏర్పాటు చేశామని అక్కడి ప్రభుత్వం తమకు రెండు ఎకరాల భూమిని కేటాయించిందని చెప్పారు. తెలుగువాడైన తాను ఆ జిల్లా వ్యక్తి గా అక్కడ యువతకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో రాయలసీమ ప్రాంతంలో మ్యానుఫ్యాచరింగ్ యూనిట్‌ను ప్రారంభిస్తున్నానని తద్వారా 500 మందికి యువతకు ఉపాధి దక్కుతుందని వెల్లడించారు.

పాఠశాలల సందర్శన

ప్రజాశక్తి-గంపలగూడెం: మండలంలోని ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయాలని యూటీఎఫ్ మండల అధ్యక్షుడు పోతురాజు ఏడుకొండలు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మండలంలోని పలు పాఠశాలలను యుటిఎఫ్ నాయకులు సందర్శించారు. ఆయా పాఠశాలల్లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డి.అపర్ణ, కోట రాధాకృష్ణ, కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుతాసుపత్రిలో తనిఖీలు

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త (డిసిహెచ్ఎస్) మాధవిదేవి బుధవారం సందర్శించారు. ఆసుప త్రులో రోగులు సమస్యలు అడిగి తెలుసుకు న్నారు. మందుల షాప్ లో మందులు రికార్డు పరంగా ఉన్నాయా లేదా అనేదానిపై తనిఖీ చేశారు. మెయిన్ స్టోర్, సబ్ స్టోర్ రికార్డ్స్ లను పరిశీలించారు. ఆరోగ్య శ్రీ డిపార్ట్మెంట్ నందు ఆరోగ్య శ్రీ సేవలు ఎలా జరుగుతు న్నాయనేదా నిపై రికార్డులు రోగులను ద్వారా తెలుసుకున్నారు. డయాలసిస్ విభాగం సందర్శించి రోగులతో మాట్లాడారు.

నవజాత శిశువు మరణం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: జూపూడికి చెందిన ఒక గర్భిణీ ప్రసవం కోసం కొండపల్లిలోని ఓ ప్రైవేటు హాస్పటల్‌లో చేరగా ప్రసవం తర్వాత వెంటనే శిశువు మృతిచెందిన సంఘటన బుధవారం కొండపల్లిలో చోటు చేసుకుంది. శిశువు మృతికి కారణం చెప్పమని బంధువులు అడిగితే హాస్పిటల్ యాజమాన్యం నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో కుటుంబ సభ్యులు హాస్పటల్ యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

గ్రీన్ ఇండియా మిషన్ ర్యాలీ

ప్రజాశక్తి-నందిగామ: శ్రీ చైతన్య పాఠశాలలో గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమాలు విజయవంతంగా జరిగాయి. ప్రిన్సిపల్ రమేష్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు నందిగామ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈజిఎం మురళీకృష్ణ, ఆర్ఐ వినోద్‌కుమార్, డీన్ జాన్‌బాబు పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ మండలం సోమవారం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య , కెడిసిసి బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం ఇంటింటికీ కరపత్రాల పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మండల కష్ణకుమారి, టిడిపి నాయకులు తోట నాగమలేశ్వరరావు, మాజీ ఎంపిపి కళావతి పాల్గొన్నారు.

'మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి ఎస్‌సిలకు ఇవ్వాలి'

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఎస్సీ మహిళలకు చెందిన మార్కెట్ యార్డ్ పదవిపై డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాలరాసే విధంగా వ్యవహరిస్తున్న కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోందని రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ముదిగొండ ప్రకాష్, రాష్ట్ర ఎంపీపీ సంఘాల అధ్యక్షులు మార్కపూడి గాంధీ అన్నారు పట్టణంలోని జగ్గయ్యపేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం జగ్గయ్యపేట మార్కెట్ యార్డ్ పదవి విషయంలో ఎస్సీ మహిళలకు చెందిన పదవిని ఎస్సీ వారికి కాకుండా అగ్రవర్ణాలకి కూడా పెట్టడం ఎంతవరకు సమంజసమని వైసీపీ నాయకులు ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రాజకీయాల్లో నామినేటెడ్ పోస్టుల్లో సముచిత స్థానం దొరకట్లేదని ఆనాడు వైయస్ జగన్మోహన్ రెడ్డి నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్ తీసుకువచ్చరని అన్నారు. ఈ పదవి విషయంలో కూటమి ప్రభుత్వం ఏదైతే రిజర్వ్ అయిన ఎస్సీ మహిళలకు స్థానం కల్పించవలసిందిగా వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ ద్వారా డిమాండ్ చేస్తున్నాం, లేని పక్షంలో మా ఎస్సీ సోదరులందరూ కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి దర్శనాల వెంకటరమణ, జిల్లా నియోజకవర్గ మండల, పట్టణ ఎస్సీ సెల్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు : తాతయ్య

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని 1వ వార్డు యానాదుల కాలనీలో బుధవారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొని ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని వెంటనే పరిష్కార చర్యలు చేపట్టారు.ప్రజలు కరెంటు అంతరాయాలు, మంచినీటి సమస్యలు, దొంగతనాల సమస్యలు ఎమ్మెల్యే రాజగోపాల్ కు వివరించారు. ఆయన వెంటనే విద్యుత్, మున్సిపల్, పోలీసు అధికారులను పిలిపించి అత్యవసర సమావేశం నిర్వహించారు. నీటి సరఫరా మెరుగుపరచాలని, విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు, మైనేని రాధాకష్ణ, 1వ వార్డు కౌన్సిలర్ సామినేని మనోహర్, బొల్లెపల్లి భోజరాజు, చలసాని నాని, సిమ్మసర్తి వెంకటేశ్వరరావు, వల్లపుదాసు తిరుపతిరావు, కటికల శ్యామ్లక్, గింజుపల్లి కష్ణ, షేక్ జానీ, అన్నెపాక నాగయ్య, షేక్ భాష పాల్గొన్నారు.

50 శాతం కాంట్రిబ్యూషన్‌కు ముందుకు రావాలి

మాట్లాడుతున్న సిఎంహెచ్ అర్జునరావు

ప్రజాశక్తి-విజయవాడ: రైతు బజార్లు, కూరగాయల మార్కెట్లు, చికెన్ మటన్ స్టాల్స్, వివిధ రకమైన అసోసియేషన్ వారితో చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ కె అర్జునరావు బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు వారి కాలనీస్ ని 50 శాతం కాంట్రిబ్యూషన్ కాలనీగా ఏర్పాటు చేసుకోవాలని దాని వలన ఆ కాలనీలకు అవసరమయిన పారిశుధ్య కార్మికుల వేతనాల్లో సగం (50 శాతం) విజయవాడ నగరపాలక సంస్థ, మిగిలిన సగం (50 శాతం) సంబంధిత కాలనీ వారు చెల్లించే విధముగా ఎంఓయు చేసుకోవాలని కోరారు. ఇప్పటి వరకు ఈ రకమైన ఒప్పందాలు నాలుగు కాలనీలు ఏర్పాటు చేసుకున్నాయని, మిగిలిన కాలనీల వారు కూడా అదే విధంగా ఏర్పాటు చేసుకోవడానికి ముదుకురావాలని కోరారు.నగరంలో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ 2016 ప్రకారము 2022లో ఇచ్చిన అమెండ్మెంట్స్ ప్రకారము ప్రతి వ్యాపార సంస్థ వారు, ప్రజలు కూడా అమలు చేయాలని కోరారు. దీనిలో భాగంగా 120 మైక్రాన్‌ల కన్నా తక్కువ పరిమాణం కల్గిన సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వాడకం, అమ్మకం నిషేధించాలని గత నెల 25 నుంచి ఈ నెల 6 వరకు నగరంలో పది ప్రత్యేక బందాలు ప్లాస్టిక్ నిషేధం అమలుపై ప్రతిరోజు తనిఖీలు జరుపుతున్నాయని అన్నారు. ఇప్పటి వరకు 1371.68 కేజీల సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ ను సీజు చేసి, రూ.7,41,600 జరిమానా వసూలు చేశామన్నారు. ఈ నెల 15 నాటికి నగరంలో ప్లాస్టిక్ పూర్తిగా నిషేధించాలని, ఆ దిశగా విఎంసి పని చేస్తుందని అన్నారు. ప్లాస్టిక్ కవర్స్ స్థానంలో అనుమతి ఉన్న బయో డి గ్రేడబుల్ కవర్లు, పేపర్బ్యాగ్లు, క్లాత్ బ్యాగ్లు, జ్యూట్బ్యాగ్లుదానికి అనుగుణంగా ఉన్న వాటిని వినియోగించాలని కోరారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ బాబు శ్రీనివాస్, డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి.సోమశేఖర్‌రెడ్డి, బయాలజిస్ట్ వి.కామేశ్వరరావు పాల్గొన్నారు.

నానో ఎరువులపై అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి-విజయవాడ: విచ్చలవిడిగా రసాయన ఎరువులు వాడకుండా అన్నదాతలకు అవగాహన కల్పించాలని.. పంట నాణ్యత, ఉత్పత్తిని పెంచడంతో పాటు డబ్బును, సమయాన్ని ఆదా చేసే నానో ఎరువులుపై అన్నదాతలకు సమన్వయ శాఖల అధికారులు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఏపీ మార్క్‌ఫెడ్ ఇగ్నైట్‌సెల్‌ను కలెక్టర్ లక్ష్మీశ సందర్శించారు. ఖరీఫ్ సీజన్ (2025-26)కు సంబంధించిన వివిధ పంటల కనీస మద్దతు ధరలు, ఏపీ మార్క్‌ఫెడ్ రైతులకు అందిస్తున్న సేవలు, సీఎం ఎయిడ్, సీఎం యాప్, మార్క్ రే ఈ-ఆక్షన్ ప్లాట్‌ఫామ్ తదితర వివరాలతో రూపొందించిన పోస్టర్లను, కరపత్రాలను ఆవిష్కరించారు. అదేవిధంగా నానో యూరియా, నానో డీఏపీ, నానో జింక్, నానో కాపర్ తదితర ఎరువుల బాటిళ్లను పరిశీలించారు. నానో ఎరువులను తేలిగ్గా స్ప్రే చేయగలిగే కిసాన్ డ్రోన్ పనితీరును పరిశీలించారు. నానో ఎరువుల వల్ల దాదాపు 50 శాతం మేర ఎరువుల ఆదా అవుతుందని.. పంట రకాలు, వివిధ దశల్లో వినియోగించాల్సిన మోతాదు, స్ప్రేయర్ల వినియోగం తదితరాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా

నిర్వహిస్తున్న పొలం పిలుస్తోంది కార్యక్రమాల్లో వీటిపై అవగాహన కల్పించాలన్నారు. స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్‌లో భాగంగా వ్యవసాయ, అనుబంధ రంగాల్లో స్థూల విలువ జోడింపు (జీవీఏ)ను పెంచేందుకు, రైతుల సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న వినూత్న కార్యక్రమాలు, పథకాలను సద్వినియోగం చేసుకునేలా చేయడంలో మార్క్‌ఫెడ్ అధికారులు కీలకపాత్ర పోషించాలని సూచించారు. ఉత్పాదితాలు అందించడంతో పాటు మార్కెటింగ్‌లోనూ విశేష సేవలు అందిస్తున్న మార్క్‌ఫెడ్ అధికారులు అన్నదాతల ఆర్థిక స్థితిని మెరుగుపరచడంలో కషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ కె.నాగమల్లిక, మార్క్‌ఫెడ్ సిబ్బంది పాల్గొన్నారు.

నిస్సాన్ మాగ్నెట్ కురో స్పెషల్ ఎడిషన్ విడుదల

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

నిస్సాన్ మోటర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న కొత్త నిస్సాన్ మాగ్నెట్ కురో స్పెషల్ ఎడిషన్‌ను నేడు విడుదల చేసినట్లు వెల్లడించింది. ఈ సందర్భంగా నిస్సాన్ ఇండియా మోటార్స్ డైరెక్టర్ సౌరబ్ వత్స మాట్లాడుతూ బ్లాక్-థీమ్ వేరియంట్. రూ. 8.30 లక్షల (ఎక్స్-షోరూమ్, ఢిల్లీ) ప్రారంభ ధర కలిగిన కురో స్పెషల్ ఎడిషన్ బోల్డెస్ట్ బ్లాక్ ఫిలాసఫీ తో అత్యంత ఆకర్షణీయమైన శైలి , సువేవ్ ఇంటీరియర్ బ్లాక్ థీమ్ మరియు జపనీస్ ఇన్స్పైర్డ్ డిజైన్ సూచనలను కలిగి ఉంటుందని చెప్పారు. కొత్త నిస్సాన్ మాగ్నెట్ కురో స్పెషల్ ఎడిషన్ ను సరసమైన రీతిలో కేవలం రూ.11 వేలు చెల్లించి బుకింగ్ చేసుకోవటానికి అందుబాటులో ఉందన్నారు. కస్టమర్లు తమ వాహనాన్ని అధీకత నిస్సాన్ మోటర్ ఇండియా డీలర్‌షిప్‌ల ద్వారా లేదా అధికారిక నిస్సాన్ మోటర్ ఇండియా వెబ్‌సైట్ డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ డాట్ నిస్సాన్ డాట్ ఇన్‌ను సందర్శించడం ద్వారా రిజర్వ్ చేసుకోవచ్చు అన్నారు.

రోబోటిక్స్, ఆటోమెషిన్లపై సదస్సు

ప్రజాశక్తి-విజయవాడ సిటీ

పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగం ఆధ్వర్యంలో రోబోటిక్స్, ఆటోమిషన్లపై ఒక రోజు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ రీసోర్స్ పర్సన్ మహన్ మాట్లాడుతూ విద్యార్థులకు రోబోటిక్స్ రంగంలో ఏఐ ద్వారా ఉపయోగాలు, అభివృద్ధులు, ఆటోమేషన్ టెక్నాలజీల ప్రాముఖ్యత, భవిష్యత్ అవకాశాలు గురించి ప్రాథమికంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి డాక్టర్ సిఎ చిట్ట అమర్ సుధీర్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.శరవణకుమాం, ఏఐ విభాగాధిపతి డా.బి.షణ్ముఖ్‌రావు పాల్గొన్నారు.

వసతిగృహాల్లో మౌలిక సదుపాయాలకు చర్యలు

- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ సిహెచ్ విజయప్రతాప్‌రెడ్డి

ప్రజాశక్తి-గన్నవరం : ప్రభుత్వ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ సిహెచ్ విజయ ప్రతాప్‌రెడ్డి తెలిపారు. బుధవారం గన్నవరం మండలంలో పలు ప్రభుత్వ సంక్షేమ వసతి గహాలను ఆకస్మిక తనిఖీలు చేశారు. సాధారణ తనిఖీల్లో భాగంగా నియోజకవర్గంలోని గన్నవరం ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం, దావాజీ గూడెంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం, గన్నవరం ప్రభుత్వ వెనుకబడిన తరగతుల బాలికల వసతి గృహం, అదేవిధంగా కళాశాల బాలికల వసతి గృహాలను సందర్శించి భోజన వసతులను పరిశీలించారు. ఈ క్రమంలో

గుడివాడలో భోజనం రుచిచూస్తున్న విజయప్రతాప్‌రెడ్డి

ఆయన వసతి గహాల్లో ఉంటున్న బాల బాలికలతో ముఖాముఖి మాట్లాడి వారికి అందుతున్న భోజన వసతులపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సూచించిన అల్పాహారంలో మార్పులు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ జిల్లా పౌర సరఫరాల అధికారి జి మోహన్ రావు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ టి శివరాం ప్రసాద్, ఐసిడిఎస్ పిడి ఎంఎన్ రాణి, డీఈఓ పీవీజే రామారావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** గుడివాడ మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, సంక్షేమ వసతి గృహాలను విజయప్రతాప్‌రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. తొలుత ఆయన మండలంలోని బేతవోలులో గోనుగుంట్ల వెంకట సుబ్రహ్మణ్యం గుప్త పురపాలక ఉన్నత పాఠశాలతో పాటు అంగన్వాడి ప్రీ స్కూల్‌ను సందర్శించి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. ఈ క్రమంలో ఆయన విద్యార్థుల కోసం సిద్ధం చేసిన మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి రుచి చూశారు. అయితే, నిర్వాహకులు సిద్ధం చేసిన ఆహారం 220 మంది విద్యార్థులకు ఎలా సరిపోతుందని ప్రశ్నించారు. అక్షయ పాత్ర ఏజెన్సీ సిద్ధం చేస్తున్న ఆహార నాణ్యతపై కూడా ఫిర్యాదులు వస్తున్నాయని, రుచిగా ఉండటం లేదని తన దష్టికి వచ్చినట్లు ఆయన తెలిపారు. దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారికి సూచించారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-గన్నవరం : రోటరీ క్లబ్ ఆఫ్ గన్నవరం సభ్యులు, పుణ్యా చారిటీస్, చిన అవుటపల్లి సెక్రటరీ జాస్తి విజయ భూషణ్ కుమార్ నిరుపేద పిల్లలకు చదువు నిమిత్తం 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం బుధవారం అందజే శారు. ఆర్థిక సాయం చెక్కును పిల్లల తల్లి శ్రీదేవికి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గన్నవరం రోటరీ క్లబ్ అధ్యక్షులు రొటీరియన్ జి వి రవి బాబు, కార్యదర్శి రొటీరియన్ కే నాగరాజు పాల్గొన్నారు.

యోగాపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ మొదటి సంవత్సరం విద్యార్థులను ఉద్దేశించి నిర్వహిస్తున్న జీరో సెమిస్టర్‌లో భాగంగా మూడవ రోజు బుధవారం విద్యార్థులపై యోగ, ధ్యాన ప్రక్రియల ప్రభావం, విద్యార్థి వ్యక్తిగత ఎదుగు దలకు జీవన నైపుణ్యాల ప్రాముఖ్యత అను అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్ తెలిపారు. విజయవాడ నుండి ఆధ్యాత్మిక, యోగ-ధ్యాన గురువు రఘు గురూజీ విచ్చేసి విద్యార్థి దశలో జ్ఞాన సముపార్జనకు యోగ, ధ్యానం ఏ విధంగా ఉపయోగపడుతుందో వివరించారు. రోగం లేకుండా జీవించడమే యోగమనీ, నేటి పరిస్థితుల దష్ట్యా విద్యార్థులు అతి సులభంగా ఒత్తిడికి లోనవు తున్నారనీ, దానికి కారణం వయసుకు మించిన విద్యాభారం, ఆహారపు అలవాట్లు, ఒంటరితనం, నిద్రలేమి వంటివి కారణా లుగా పేర్కొంటూ తద్వారా మనఃశ్శాంతికి దూర మవు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్య సలహాదారులు డాక్టర్ పి.రవీంద్ర బాబు, డైరెక్టర్ డాక్టర్ జి. వి.ఎస్.ఎన్.ఆర్.వి. ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్స్ పి.కోదండ రామారావు పాల్గొన్నారు.

ఎస్‌టి కుటుంబాల స్థితిగతుల పరిశీలన

ప్రజాశక్తి-అవనిగడ్డ : పి ఫోర్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని అశ్వరావుపాలెం గ్రామపంచాయతీలో 18 ఎస్టీ కుటుంబాలను గ్రామ సర్పంచ్ పిఎన్ వి లంకమ్మ ప్రసాద్ దత్తత తీసుకొనగా ఆ కుటుంబాల స్థితిగతులను బుధవారం నియోజకవర్గ ప్రత్యేక అధికారి పి సాయిబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా వారి జీవన స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి, వీఆర్వో హౌసింగ్ ఏఈ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-కంకిపాడు : పోరంకి త్రిమూర్తి నగర్‌లో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) కృష్ణాజిల్లా మూడో మహాసభ బుధవారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముందుగా ఇటీవల అమరులైన ఉప్పాడ త్రిమూర్తులు, ధనాల నాగమల్లేశ్వరరావు లకు నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కోశాధికారి జ్యోతి బసు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. ఈ మహా సభలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ధనల. సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా వై సరళ, సిహెచ్ బుల్లెమ్మ, ప్రధాన కార్య దర్శిగా బూర సుబ్రమణ్యం, సహాయ కార్యదర్శిగా ఎం. కొండల రావు, కోశాధికారి కైలా.జ్ఞాన ప్రసాద రావులను ఎన్నుకున్నారు. పెనమలూరు సిఐటియు నాయకులు ఎస్కే కాసిం, వై లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు.

'ఉషారామా'లో ముగిసిన శిక్షణ

ప్రజాశక్తి-ఉంగుటూరు : ప్రాజెక్టు హ్యాండ్ వర్క్‌షాప్ అనేది విద్యార్థుల ఆవిష్కరణలను బయటకు తీసుకు రావడానికి, వారి స్థాయిలను పెంపొందించేందుకు ఉపయోగపడుతుందని ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ యనమదల వరప్రసాద్ అన్నారు. మండలంలోని తేలప్రోలు ఉషారామా ఇంజనీరింగ్ కళాశాలలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం వారి ఆధ్వర్యంలో మూడో సంవత్సరం విద్యార్థిని, విద్యార్థులకు గత మూడు రోజులుగా ఫ్యాన్స్ అండ్ వర్క్ షాప్ యాప్ ఇంటర్నెట్ షిప్ డిజైన్ యూజింగ్ ఫైటర్ పై నిర్వహించిన కార్యక్రమం బుధవారం ముగిసింది. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ సుంకర రాంబ్రహ్మం, ప్రిన్సిపాల్ డాక్టర్ జివిఎస్ కె ప్రసాద్, ఆర్ ఎం డి డాక్టర్ జి సాగర్, హ్యాండ్స్ ఆన్ వర్క్ షాప్ కోఆర్డినేటర్ పి త్రివిక్రమరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

హారికకు అభినందనలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ఉమ్మడి కృష్ణాజిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారికకు వైఎస్సార్ సీపీలో సముచిత స్థానం లభించినందుకు గుడివాడ నియోజకవర్గానికి చెందిన ఆ పార్టీ నాయకులు అభినందించారు. ఐదు జిల్లాలకు వైఎస్సార్ సీపీ మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఆమెను ఆ పార్టీ అధినేత వై.ఎస్. జగన్ మోహన్‌రెడ్డి నియమించారు. కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాలకు ఆమెను వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించటంతో ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు దుక్కిపాటి శశిభూషణ్, పార్టీ నియోజకవర్గ నాయకుడు పాలేటి చంటి, గుడ్లవల్లేరు మండల అధ్యక్షుడు శాయన రవి, మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు పడమటి సుజాత, మండల పార్టీ యువజన అధ్యక్షుడు గుదే రవి తదితరులు అభినందించారు.

తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యం

ప్రజాశక్తి-చల్లపల్లి : మండల పరిధిలోని వెలివోలు 1, 2 రెండు అంగన్వాడీ కేంద్రాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆరోగ్య కార్యకర్త కలపాల అనూష మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు ముర్రిపాలు తాగించడం వలన వ్యాధి నిరోధక శక్తి పెంపొందించడానికి దోహదపడుతుందని అన్నారు. జిఎంఎస్ కే ఎన్ రేవతి, కె. వెంకటలక్ష్మి, కె. విజయ్ కుమారి, సహాయ కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే చల్లపల్లి నారాయణరావు నగర్ సబ్ సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా బుధవారం వెల్ బేబీ షో నిర్వహించారు. సామాజిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ పి. నిహారిక, ఎం.ఎల్.హెచ్.పి ఏ. సునీత , ఏ ఎన్ ఎం జయంతి , ఆశా వర్కర్లు పాల్గొన్నారు **ప్రజాశక్తి-మొవ్వ :** ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను సద్వినియోగం చేసుకోవాలని మొవ్వ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఒ ఎస్. ప్రసన్న విశ్వనాథ్ కోరారు. మొవ్వ మండలంలోని పెదపూడి సబ్ సెంటర్లో జరిగిన తల్లిపాల వారోత్సవాల్లో సిడిపిఒ ఎస్ ప్రసన్న విశ్వనాథ్ పాల్గొని లబ్దిదారులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ కళ్యాణితో పాటు అంగన్వాడి కార్యకర్తలు జి పద్మజ, ఎమ్ జ్యోతి, సిహెచ్ నాగమణి, టి జ్యోతిలక్ష్మి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** మహిళాభివద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు తెంపల్లి గ్రామ పంచాయతీలోని 1,2 అంగన్వాడీ కేంద్రాలలో



మొవ్వ మండలంలో అవగాహన కల్పిస్తున్న దృశ్యం

గర్భవతులను, బాలింతలకు అవగాహన కల్పించారు. ఐసిడియస్. ప్రాజెక్ట్ - గన్నవరం,బుద్ధవరం సెక్టార్ సూపర్వైజర్ జె.సత్య వాణి మాట్లాడుతూ తల్లిపాలను తాగించటం వల్ల బిడ్డకు సమతుల్య ఆహారం అందుతుందన్నా రు. తల్లిపాలు బిడ్డకు అవసరమైన పోషకాలను సరైన నిష్పత్తిలో అందిస్తుందన్నారు. బిడ్డ పుట్టిన మొదటి ఆరు నెలల కాలంలో విధిగా తల్లిపాలను అందించటం వల్ల బిడ్డకు జీర్ణకోశ సంబంధిత సమస్యలు రావని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, టీచర్లు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** కంకిపాడు ఐసిడిసి పరిధిలోని యనమలకుదురు 19,17 అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించిన కార్యక్రమంలో బాలింతలకు, గర్భిణీలకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. అంగన్వాడీ కార్యకర్తలు డి విజయలక్ష్మి, బి సునీత, ఎండి హలీమాబి, ఎం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన

ప్రజాశక్తి-అవనిగడ్డ : సమాచార హక్కు చట్టంపై ప్రజలలో అవగాహన కలిగించేందుకు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ రైతు సాధికార సంస్థ కష్ణాజిల్లా హెచ్ఆర్ కష్ణార్జున ఆధ్వర్యంలో అవనిగడ్డలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీ ఎన్ ఎఫ్ సిబ్బంది మహిళా సంఘాల సభ్యులు, వ్యవసాయ విభాగం అధికారులు, రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా పౌరులు ప్రభుత్వ అధికారుల వద్ద నుండి సమాచారం పొందగలగడం ప్రభుత్వ విధానాల్లో పారదర్శకత ఎలా సాధించ వచ్చో వివరించారు. ఈ ప్రచారంలో ఆర్టిఐ చట్టానికి సంబంధించిన ముఖ్యమైన అంశాలు దరఖాస్తు విధానం సమాధాన వచ్చే కాలపరిమితి ఆపిల్ పద్ధతులు వంటి విషయాలపై ప్రజలకు వివరించారు.

ఉత్సాహంగా సాగుతున్న మెడికల్ ఎగ్జిబిషన్

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం చిన అవుటపల్లి డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ వైద్య కళాశాలలో జరుగుతున్న మెడికల్ అండ్ హెల్త్ ఎగ్జిబిషన్ ఉత్సాహంగా సాగుతోంది. బుధవారం గన్నవరం ప్రాంతం

లోని వివిధ కళాశాలలు, పాఠశాలలకు చెందిన 350 మంది విద్యార్థినీ విద్యార్థులు ఎగ్జిబిషన్లోని సైన్స్ అండ్ హెల్త్ ప్రాజెక్టులను తిలకించారు. మెడికల్ విద్యార్థులు, జూనియర్ డాక్టర్లు తయారుచేసిన ప్రాజెక్టులకు సంబంధించిన వివరాలను విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. స్రవంతి హై స్కూల్, వి కే ఆర్ కళాశాల, ఢిల్లీ పబ్లిక్ స్కూల్, రామకష్ణ మిషన్ స్కూల్, రమేష్ నర్సింగ్ కళాశాల, సిద్ధార్థ మహిళా కళాశాల విద్యార్థులు ఇందులో అధికంగా హాజరవడం జరిగింది. సైన్స్ పరికరాలు అందర్నీ ఆలోచింప చేశాయని సిద్ధార్థ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ సివి రావు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని డిజి డాక్టర్ చదలవాడ నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ భీమేశ్వర్, మెడికల్ సూపరింటేనెట్ డాక్టర్ అనిల్ కుమార్ పర్యవేక్షించారు. అదేవిధంగా దంత వైద్య కళాశాలలోనూ ఎగ్జిబిషన్ ఉత్సాహంగా సాగింది. ప్రిన్సిపాల్ డాక్టర్ రామోజీరావు పర్యవేక్షించారు.

శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలని వినతి

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడలో క్రైస్తవులకు సమాధుల స్థలం ఏర్పాటు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు పాస్టర్లు వినతి పత్రం అందజేశారు. బుధవారం స్థానిక రాజేంద్రనగర్‌లోని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము స్వగృహంలో ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ అధ్యక్షులు జి.శ్యామ్‌బాబు మాట్లా డుతూ క్రైస్తవులకు సమాధుల కోసం స్థలం లేక ఇబ్బం దులు పడుతున్నారన్నారు. వెనిగండ్ల రాము మాట్లాడుతూ సమస్యను పరిష్కరిస్తానన్నారు. పాస్టర్లు అప్పికట్ల జాషువా, జి.ఏ.శేఖర్, ఇ.రత్నాకర్, బి.సునీల్‌కుమార్, ఏలీషా, నాగభూషణం, యేహెజ్కేలు, కరుణ కుమార్ పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

• కమిషన్ సభ్యులు బి.పద్మావతి

మాట్లాడుతున్న కమిషన్ సభ్యులు పద్మావతి

ప్రజాశక్తి-విజయవాడ: బాలల హక్కుల పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని.. సమష్టి కషితో, పటిష్ట భాగస్వామ్యంతో ఎన్‌టీఆర్ జిల్లాను బాలల స్నేహపూరిత జిల్లాగా తీర్చిదిద్దుదామని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బి.పద్మావతి అన్నారు. బుధవారం కానూరులోని రీజనల్ ట్రైనింగ్ సెంటర్‌లో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బి.పద్మావతి అధ్యక్షతన ఎన్‌టీఆర్ జిల్లా కు సంబంధించి సమన్వయ సమావేశం జరిగింది. బాలల సమస్యలు, విద్యాహక్కు చట్టం- 2009, బాలల న్యాయ చట్టం-2015, పోక్సో చట్టం-2012, బాలల హక్కుల చట్టం-2005 తదితరాలపై స్త్రీ శిశు సంక్షేమం, పోలీసు, పాఠశాల విద్య, ఇంటర్మీడియెట్ విద్య తదితర శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బి.పద్మావతి మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలల్లో ప్రహరీ క్లబ్బులు, చిల్డ్రన్స్ కమిటీలు, ఈగల్ క్లబ్స్, యాంటీ ర్యాగింగ్ కమిటీలు, శక్తి కమిటీలు తదితరాలతో పాటు ఫిర్యాదుల బాక్సు తప్పనిసరిగా ఉండేలా చూడాలన్నారు. బాలబాలికల హక్కుల పరిరక్షణకు, రక్షణ-సంరక్షణకు సమష్టి కషి అవసరమన్నారు. అనాథ పిల్లలు, తల్లిదండ్రులు చనిపోయిన పిల్లలుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని.. వారికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని పేర్కొన్నారు. హాస్టళ్లలో ఉండి చదువుకుంటున్న చిన్నారులకు వసతి పరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. గ్రామస్థాయిలో బాల్య వివాహాలు నిషేధ, పర్యవేక్షణ కమిటీలు తప్పనిసరిగా ఏర్పాటుచేసి, బాల్య వివాహాలు లేని జిల్లాగా మార్చేందుకు కషిచేయాలన్నారు. ఎక్కడైనా అనాథ పిల్లలు ఉన్నట్లయితే వెంటనే జిల్లాలోని బాలల సంరక్షణ విభాగానికి తెలియజేయాలని.. పిల్లలకు స్పాన్సర్‌షిప్ కింద నెలకు రూ.4 వేలు అందుతాయని తెలిపారు. బాలబాలికలకు సంపూర్ణ ఆరోగ్యం, పౌష్టికాహారం, ఆరోగ్యకార్డుల జారీ తదితరాలపైనా సమావేశంలో చర్చించి.. బాలల హక్కుల పరిరక్షణకు రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బి.పద్మావతి దిశానిర్దేశం చేశారు. వైద్య ఆరోగ్యం, సాంఘిక సంక్షేమం, వెనుకబడిన తరగతుల సంక్షేమం , గిరిజన సంక్షేమం, జిల్లా బాలల సంరక్షణ విభాగం, వన్ స్టాప్ సెంటర్ తదితర విభాగాల అధికారులతోనూ సమీక్షించి ఆయా శాఖల పరిధిలో బాలల హక్కుల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై సమీక్షించారు.కార్యక్రమంలో ఎన్‌టీఆర్ జిల్లా డీఈవో యూవీ సుబ్బారావు, స్త్రీ శిశు సంక్షేమం, సాధికారత అధికారి షేక్ రుక్సానా సుల్తానా బేగం, ఏసీపీ కె.వెంకటేశ్వరరావు, ఆర్ఐవో బి.ప్రభాకర్, డీసీపీవో ఎం.రాజేశ్వరరావు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ రవి భార్గవ్, సాంఘిక సంక్షేమ అధికారి బి.రమాదేవి, మైనారిటీ సంక్షేమ అధికారి అబ్దుల్ రబ్బానీ, డిప్యూటీ లేబర్ కమిషనర్ ఆశారాణి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'జయప్రద' వైద్య శిబిరం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్దన్ ఆధ్వర్యంలో పట్టణంలో శ్రీ రేణుకమ్మ గుడి వద్ద సంచార వైద్యశాల ద్వారా నిర్వహించబడుతున్న శిబిరాన్ని రెండోరోజు బుధవారం శ్రీరామ్ ధనుంజయ (చిన్నబాబు) సందర్శించి ప్రజల ఆరోగ్య సమస్యలను, వారికి ఈ శిబిరం ద్వారా అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. పట్టణ ప్రజలకు మెరుగైన సేవలు అందించుచున్న జయప్రద ఫౌండేషన్‌ను అభినందించి పట్టణ ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. శిబిరంలో మొత్తం 368 మంది వైద్య సేవలను పొందారు. వీరిలో కంటి పరీక్షలు 223 మందికి, దంత వైద్య పరీక్షలు 45 మందికి, జనరల్ వైద్య పరీక్షలు 100 మందికి సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కోఆర్డినేటర్ కట్టా వెంకట నరసింహారావు, జగ్గయ్యపేట పట్టణ కోఆర్డినేటర్ మైనేని రాధాకృష్ణ, టిడిపి సీనియర్ నాయకులు ముల్లంగి రామకృష్ణారెడ్డి, గింజుపల్లి సుబ్బారావు పాల్గొన్నారు.

11న బహిరంగ వేలంపాట

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: వేదాద్రి గ్రామంలోని శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానములో ఈ నెల 11వ తేదీ ఉదయం తొమ్మిది గంటలకు హుండీల లెక్కింపు, మధ్యాహ్నం మూడు గంటల నుంచి తులసీ పూలు అమ్ముకొను లైసెన్సు, కొబ్బరి చిప్పలు పోగు చేసుకొను లైసెన్సు హక్కునకు బహిరంగ వేలం పాటలు నిర్వహించనున్నట్లు దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వెలగపూడి లక్ష్మణఇందిరాదత్తు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్‌బాబు తెలిపారు. ఆసక్తి గలవారు ధరావత్తు చెల్లించి వేలము పాటలలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు.

వీధిలైట్లు వెలిగించరూ..!

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో కొల్లి బ్రహ్మం వీధిలో గత 15 రోజుల నుండి వీధిలైట్లు వెలగకపోవడంతో వీధి అంతా అంధకారంలో ఉన్నామని ప్రజలు వాపోతున్నారు. బుధవారం గ్రామ సచివాలయం వద్ద సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ సైదులుకు వీధిలైట్లు వేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా వీధిలైట్లు లేయాలని పంచాయతీ అధికారులను వేడుకున్నప్పటికీ పట్టించుకున్న దాఖలా లేవని, వీధిలైట్లు లేకపోవడం వలన పాములు, తేళ్ళు బయటికి వస్తున్నాయని, దీంతో తాము భయాందోళనలో ఉన్నామని ఇప్పటికైనా స్పందించి గ్రామపంచాయతీ అధికారులు వెంటనే వీధిలైట్లు వేయాలని లేకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కోటా కృష్ణ, గ్రామస్తులు రామకృష్ణ, సిహెచ్ చంద్రశేఖర్, ఎం నాగేశ్వరరావు, నరసింహారావు, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుప్రమాదంలో వృద్ధురాలు మృతి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: లారీ ఢీకొని వృద్ధురాలు మృతిచెందిన సంఘటన మండలంలోని చిల్లకల్లు గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. చిల్లకల్లు గ్రామానికి చెందిన పరిటాల వెంకమ్మ (60) చిలకల్లు నుండి వేదాద్రి వైపు వెళ్లే రహదారిపై నడుచుకుంటూ ఇంటికి వెళ్తుండగా ఎదురుగా వస్తున్న లారీ ఢీకొనడంతో ఆమె అక్కడికక్కడే చనిపోయింది. మృతదేహం గుర్తు పట్టలేని రీతిలో నుజునుజ్జు అయిపోయింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తెలుగు కార్యశాల గోడపత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: విజయవాడలోని పి.బి.సిద్ధార్థ కళాశాల స్వర్ణోత్సవ సంవత్సర కార్యక్రమంగా సిద్ధార్థ తెలుగుశాఖ, మైసూరులోని సిఐఐఎల్ (సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ లాంగ్వేజస్), నేషనల్ టెస్టింగ్ సర్వీస్ ఇండియా సంయుక్త సౌజన్యంతో తెలుగులో పరీక్షలు, మూల్యాంకనం, ప్రశ్నాంశ రచనపై ఆగస్టు 18 నుంచి 23 వరకు 6 రోజుల పాటు శిక్షణా శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డా.మేకా రమేష్ తెలిపారు. బుధవారం కార్యశాల గోడపత్రిక (పోస్టర్)ను ప్రిన్సిపాల్ డా.మేకా రమేష్, డైరెక్టర్ వేమూరి బాబూరావు, తెలుగు సహాయక ఆచార్యులు డా. ఎన్.శివకుమార్, డా.పి.బి.డి.వి.ప్రసాద్, డా.వై.పూర్ణచంద్రరావు, డా.కె.హేమబాంధవి, డా. సశ్రీ ఆవిష్కరించారు. తెలుగు ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ఆచార్యులు, పరిశోధక విద్యార్థులు ఆగస్ట్ 13లోగా దరఖాస్తు చేసుకోవాలని, ఎంపికైన వారికి ఆన్ డ్యూటీ సదుపాయం, గౌరవ పారితోషికం, భత్యం అందిస్తామని, దరఖాస్తు కోసం 99898 44001 నెంబరును సంప్రదించాలన్నారు.

5జీ సేవలు ప్రారంభించనున్న 'వి'

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: విశాఖపట్నం, తిరుమలలో 5జీ సర్వీసులు ప్రారంభిస్తున్నట్లు టెలికాం దిగ్గజం వి సంస్థ ఇంచార్జి కె.ప్రతాప్ ఒక ప్రకటనలో తెలిపారు. దేశవ్యాప్తంగా తమకు 5జీ స్పెక్ట్రం ఉన్న 17 ప్రయారిటీ సర్కిల్స్‌లోని పలు నగరాల్లో 5జీ సేవలను ప్రవేశపెట్టే ప్రక్రియలో ఇది భాగమని అన్నారు. దశలవారీగా 5జీ విస్తరణలో భాగంగా వి ఇప్పటికే పలు పట్టణాల్లో 5జీ సేవలను ప్రవేశపెట్టిందని తెలిపారు. తాజాగా ఆంధ్రప్రదేశ్‌లో వి కొత్త తరం కనెక్టివిటీని పొందే మొదటి నగరంగా విశాఖపట్నం నిలుస్తుందన్నారు. విశాఖపట్నం, తిరుమలలో 5జీ ఎనేబుల్డ్ డివైజ్‌లు గల వి యూజర్లు 5జీ సర్వీసులను పొందవచ్చని తెలిపారు.

శక్తి పంపులకు మంచి ఫలితాలు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

శక్తి పంపులు జూన్ 30తో ముగిసిన త్రైమాసికానికి మంచి ఫలితాలను సాధించినట్లు సంస్థ చైర్మన్ దినేష్ పి తెలిపారు. నగరంలోని ఓ హోటల్లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ త్రైమాసికంలో మా పని తీరు సౌర పంపు విభాగంలో బలమైన, స్థిరమైన ఎగుమతి సాధించినట్లు తెలిపారు. 25 శాతం మార్కెట్ వాటాతో ముందున్నట్లు తెలిపారు. ఆగస్టు 1 నాటికి తమ ఆర్డర్ బుక్ సుమారు 1350 కోట్లు ఉందని అన్నారు. రానున్న కాలంలో ఇంకా మంచి అభివద్ధి సాధించడంతో పాటు వినియోగదారులకు మంచి సేవలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

బిడ్డలకు తల్లిపాలే అమృతం

విస్సన్నపేటలో...

ప్రజాశక్తి-వత్సవాయి: వత్సవాయిలోని అంగన్వాడీ కేంద్రాల్లో ఐసిడిఎస్ సిడిపిఓ సరళ ఆదేశాల మేరకు సూపర్వైజర్ ఉషారాణి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. సూపర్వైజర్ జానీ మాట్లాడుతూ పుట్టిన నాటి నుంచి తల్లిపాలు ఇవ్వటం బిడ్డ ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కరమని అన్నారు. పెనుగంచిప్రోలు గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ విశాలాక్ష్మి పాల్గొన్నారు. **విస్సన్నపేట:** స్థానిక కొత్త అంగన్వాడి కేంద్రంలో సూపర్వైజర్ బి శివ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. గర్భవతులకు, తల్లులకు తల్లిపాల ఆవశ్యకత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో షేక్ బాజీ, ఎ.చైతన్య, భవాని పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నం: మైలవరం ప్రాజెక్టు పరిధిలో కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపట్నం మూడవ సచివాలయంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాసరావు, సిడిపిఓ పుష్పలత, మున్సిపల్ కమిషనర్ రమ్య కీర్తన పాల్గొన్నారు.

కస్టమర్లు, డ్రైవర్లకు లాభదాయకంగా 'రైడ్‌ఇట్'

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ప్రస్తుతం అందుబాటులో ఉన్న రైడ్ హైరింగ్ ఫ్లాట్ఫాంలకు భిన్నంగా సరికొత్త రైడ్ హైరింగ్ యాప్ ఆవిష్కృతమైంది. కస్టమర్లతో పాటు డ్రైవర్లకు లాభదాయకంగా ఉండేలా సేవలందించేందుకు రైడ్ఇట్ యాప్ సిద్ధమైంది. పూర్తిగా రాష్ట్రంలో రూపుదిద్దుకున్న రైడ్ఇట్ యాప్ ప్రారంభోత్సవ వేడుక సీతారాంపురంలోని సంస్థ కార్యాలయంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రైడ్ఇట్ ఫౌండర్ డైరెక్టర్ రవితేజ పైండా, కో-ఫౌండర్ సన్విత మాదల, డైరెక్టర్ ప్రశాంతి కొంగర వివరాలు తెలిపారు. కష్టమర్లపై ఎటువంటి అదనపు భారం పడకుండా చూసుకుంటూనే, డ్రైవర్లకు మరింత ఆదాయం లభించేలా ఈ యాప్ ను నిర్వహిస్తామని తెలియజేశారు. కస్టమర్ల ఇబ్బందుల పరిష్కారానికి కస్టమర్ కేర్ ఉన్నట్లుగానే, డ్రైవర్లకు ఎదురయ్యే సమస్యల పరిష్కారం కోసం డ్రైవర్ కేర్ కాల్ సెంటర్ ఏర్పాటు చేశామని వివరించారు. యాప్ కేంద్ర కార్యాలయం స్థానికంగా ఉండటం వల్ల డ్రైవర్లు నేరుగా ఆఫీసుకు వచ్చి సులువుగా సమస్యలను పరిష్కరించుకునే వీలు కలుగుతుందన్నారు. మిగిలిన ఫ్లాట్ఫాంల్లో మాదిరిగా రైట్ఇట్‌లో ఎటువంటి వ్యాలెట్ సర్వీసులు ఉండవని, తద్వారా రైడ్ క్యాన్సిల్ ఇబ్బందుల నుంచి కస్టమర్లకు విముక్తి లభిస్తుందని చెప్పారు. జీరో కమిషన్ సేవలను అందించడం ద్వారా కస్టమర్లకు, డ్రైవర్లకు లాభదాయకంగా రైడ్ఇట్ సేవలందిస్తుందని వివరించారు. ప్రస్తుతం విజయవాడ నగరంలో రైడ్ఇట్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చామని, త్వరలోనే రాష్ట్రంలోని మరిన్ని నగరాలకు తమ సేవలను విస్తరిస్తామని పేర్కొన్నారు. విజయ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ సౌజన్యంతో డ్రైవర్లకు హెల్త్ కార్డులు అందజేస్తున్నామని ప్రకటించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.